


స్వాతంత్ర్యం అనేది ఓ కనిపించని మహా అదృష్టం..

అది లేనప్పుడు గాని దాని విలువ తెలియదు..

- రవీంద్ర ఠాగూర్

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900


సంపుటి : 1 | సంచిక : 98 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (12-06-2022) | పేజీలు : 9

## కోనసీమ క్రాప్ హాలీడే...

# పాపం వైసీపీదే

- రైతాంగంపట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం, నిర్లిప్తత వల్లే పంట విరామ నిర్ణయం
- కోనసీమ రైతులకు అండగా జనసేన
- జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్

**అమరావతి, (జనస్వరం) :** వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం, చేసిన తప్పిదాలు వల్లే అన్నపూర్ణ వంటి కోనసీమలో ఈ రోజు క్రాప్ హాలీడే ప్రకటించే పరిస్థితి దాపురించింది. ధాన్యం అమ్మిన రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించరు. కాలువలు, డ్రెయిన్ల మరమ్మత్తులు, పూడిక తీత, గట్లు పటిష్టం వంటి పనులపై శ్రద్ధ చూపడం లేదు. రంగు మారిన ధాన్యానికి ధర ఇవ్వరు. ఇలాంటి ఇబ్బందులతోనే రైతాంగం పంట వేయకూడదనే నిర్ణయం తీసుకుంది. దాదాపు 11 ఏళ్లు తర్వాత మళ్లీ ఇలాంటి పరిస్థితులు దాపురించడం చాలా బాధాకరం. తొలకరి పంట వేయలేమని కోనసీమ రైతులు ప్రభుత్వానికి లేఖలు రాస్తున్నారు. కోనసీమ రైతు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పంట విరామ నిర్ణయాన్ని తీసుకున్నారు. అన్నం పెట్టే రైతు కోసమే ఏ ప్రభుత్వ పథకాలైన ఉంటాయి. అలాంటి అన్నదాతలే పంట పండించలేమని తేల్చి చెబుతున్నారు. అంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. క్రాప్ హాలీడే ప్రకటించడం చాలా అరుదుగా జరుగుతుంటుంది. నాకు తెలిసి 2011లో ఒకసారి జరిగింది. దాదాపు లక్షన్నర ఎకరాల్లో పంట విరామం ప్రకటించారు. ఆనాడు గోదావరి జిల్లాల రైతుల నిర్ణయం దేశాన్ని కుదిపేసింది. దాదాపు 13 జాతీయ పార్టీల నేతలు కోనసీమకు తరలివచ్చి రైతాంగం సమస్యలు తెలుసుకున్నారు. మళ్లీ ఇలాంటి పరిస్థితి రాకూడదని కొన్ని మార్గనిర్దేశకాలు చేశారు. ఇప్పుడు 11 ఏళ్లు తర్వాత మళ్లీ అలాంటి పరిస్థితే దాపురించింది. అల్లవరం, ఐ. పోలవరం, ముమ్మిడివరం, ఉప్పలగుప్తం మండలాల్లో 25 వేల ఎకరాలు, అలాగే అమలాపురం రూరల్, మామిడికుదురు, కాట్రేనికోన, సఖినేటిపల్లి మండలాల్లో 20 వేల ఎకరాలు, కడియం మండలంలో కూడా కొన్ని వందల ఎకరాల్లో రైతులు పంట విరామం ప్రకటించారు. దాదాపు 50 వేల ఎకరాలకు పైగా పంట విరామం ప్రకటించడం చూస్తుంటే పరిస్థితి ఎంత దిగజారిందో అర్థమవుతోంది.



**భయపడి రాత్రికి రాత్రి డబ్బులు వేశారు**


కోనసీమ రైతాంగం క్రాప్ హాలీడే ప్రకటించడానికి వైసీపీ చేసిన తప్పులే కారణం. రైతుల నుంచి రబీలో కొనుగోలు చేసిన ధాన్యానికి ఇప్పటి వరకు డబ్బులు చెల్లించలేదు. దాదాపు రూ. 475 కోట్లు బకాయిలు ఉన్నాయి. రైతులు పంట విరామం ప్రకటించడంతో రాత్రికి రాత్రి వారి ఖాతాల్లో రూ. 139 కోట్లు జమ చేస్తున్నట్లు ప్రకటించారు. క్రాప్ హాలీడే ప్రకటించిన మండలాల్లో సాగు నీరు అందటంలో అనేక ఇబ్బందులు ఉన్నాయి. పంట కాలువలను, డ్రెయిన్లను ప్రభుత్వం మరమ్మతులు చేయడంలేదు. పూడిక తీత, గట్టు పటిష్టం వంటి పనులపై శ్రద్ధ చూపలేదు. తొలకరి పంటకు భారీ వర్షాలు, ప్రకృతి విపత్తుల తాకిడి ఎక్కువగా

మిగతా 3లో..

## విజయదశమి నుంచి

# పవన్ కళ్యాణ్ రాష్ట్రవ్యాప్త యాత్ర

- అక్టోబర్ 5న తిరుపతి నుంచి శ్రీకారం
- ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకే యాత్ర
- రాష్ట్రం కోసం, రాష్ట్ర ప్రజల కోసం ప్రజల మధ్యకు వస్తారు
- మార్చిలో ముందస్తు ఎన్నికలు
- ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి
- జగన్ రెడ్డికి ఓటు వేయకూడదని ప్రజలు ఎప్పుడో నిర్ణయించుకున్నారు
- వైసీపీని 30 సీట్లకు పరిమితం చేయడానికి సిద్ధంగా ఉన్నారు
- ప్రతి సమస్యలో ప్రజలకు అండగా నిలిచింది పవన్ కళ్యాణ్
- మంగళగిరి నియోజకవర్గ క్రియాశీలక సభ్యుల కిట్ల పంపిణీ కార్యక్రమంలో జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్



**అమరావతి, (జనస్వరం) :** ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు, ప్రజా వ్యతిరేక విధానాలను ఎదిరించేందుకు విజయదశమి నాటి నుంచి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రాష్ట్రవ్యాప్త యాత్రకు శ్రీకారం చుడుతున్నారని పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. అక్టోబర్ 5వ తేదీ తిరుపతి నుంచి రాష్ట్రం కోసం, రాష్ట్ర ప్రజల కోసం ఈ యాత్ర సాగుతుందని తెలిపారు. ప్రతి జిల్లాలో పవన్ కళ్యాణ్ పర్యటిస్తారని చెప్పారు. వచ్చే ఏడాది మార్చిలో ముందస్తు ఎన్నికలు రానున్నాయని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కేవలం ఆరు నెలల సమయం మాత్రమే ఉందని ఎన్నికలకు మన వ్యూహాలతో మనం సన్నద్ధం కావాలన్నారు. పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. శుక్రవారం మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో చేనేత వికాస విభాగం ఛైర్మన్, మంగళగిరి నియోజకవర్గ ఇంఛార్జ్ చిల్లపల్లి శ్రీనివాస్

మిగతా 3లో..

## రాప్తాడులో అట్టహాసంగా

# క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ



**రాప్తాడు (జనస్వరం) :** రాప్తాడు నియోజకవర్గంలోని రాప్తాడు మండలం, అనంతపురం రూరల్ మండలంలో జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు చేయించుకున్న వారికి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం సూచనల మేరకు రాప్తాడులోని బ్రహ్మయ్య దేవాలయం నందు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన రాప్తాడు ఇంచార్జ్ సాకే పవన్ కుమార్ విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు పార్టీ కోసం నిరంతరం శ్రమించే జనసైనికులకు, వీరమహిళలలకు క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రక్రియ ఏర్పాటు చేశారు.

మిగతా 4లో..

## కలెక్టర్ లేఖతో సూర్యచంద్ర

# నిరాహారదీక్ష విరమణ



**జగ్గంపేట (జనస్వరం) :** వెంగయమ్మపురంలో ఉపాధి పనుల్లో జరిగిన అవకతవకలు నిగ్గు తేల్చాలని ఏడురోజులుగా జగ్గంపేట జనసేన ఇంచార్జ్ పాఠంశెట్టి సూర్య చంద్ర చేపట్టిన ఆమరణ నిరాహారదీక్షను సోమవారం రాత్రి విరమించారు. ఎట్టకేలకు జిల్లా కలెక్టరు సంతకంతో కూడిన లేఖను ఏపీడీ ప్రసాదరావు, ఇన్ఛార్జి డీఎస్పీ అప్పారావు, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, ఇతర అధికారులు సూర్యచంద్రకు అందజేయడంతో రాత్రి 11 గంటల

మిగతా 4లో..

# ప్రభుత్వ వైఫల్యాలతోనే విద్యార్థులను ఫెయిల్ చేశారు

- ఫెయిల్ అయిన విద్యార్థులతో పాటు ప్రభుత్వం ఫెయిల్ అయింది
- సీఎం, విద్యాశాఖ మంత్రి బాధ్యత వహించాలి
- తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలి
- అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి



వివరాలు 4 లో ...

# పొత్తులు - రాష్ట్ర శ్రేయస్సు

## ఎడిటోరియల్

ప్రజాసంక్షేమం ప్రథమ కర్తవ్యంగా రాజకీయాలను నడుపుతున్న జనసేనకు ప్రజలతోనే పొత్తు, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకునే అడుగులు. జరుగుతున్న అసమర్ధ పాలనకు, వారి వికృత చేష్టలను అంతమొందించేందుకు తప్పునిసరి పరిస్థితుల్లో జనసేన చూపించే స్నేహహస్తం గురించి ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవడం ముఖ్యం. రాష్ట్ర యోగక్షేమాలను పరిగణలోనికి తీసుకుని నడిచే వ్యూహాలను అవగతం చేసుకోవడం ప్రధానం. నేటి సమకాలీన రాజకీయాలలో అత్యంత వేగంగా ప్రజాదారణ పొందుతున్న జనసేన పార్టీ కర్తవ్యాన్ని విశ్లేషించుకుంటూ తక్కిన పార్టీల ఉనికికై జరిగే పోరు గురుంచి ఒకసారి సింహావలోకనం చేద్దాం.

రాజకీయపార్టీ యొక్క సానుభూతిపరుడిగాకాక ఒక సామాన్య పౌరుడిగా, సమాజాన్ని పరికించి చూసిన ఒక సగటు మనిషిగా విశ్లేషించవలసివస్తే జనసేన పార్టీ యొక్క కార్యదక్షత, సేవాభావం, పూర్తిగా రాష్ట్ర భవిష్యత్తుపై తీసుకునే శ్రద్ధను ప్రతీ ఒక్కరూ గమనిస్తున్నారన్న విషయం కొద్దికాలంగా తేటతెల్లమవుతుంది. జనసేన ఈ బాధ్యతనే గతంలోనూ టీడీపీ వారి మనగడకు కారణమయ్యింది. ఎటువంటి ఆపేక్షలకూ లోను కాక 2014లో వారికి జనసేన అండగా నిలచి చంద్రబాబుని నిజంగానే అడ్మినిస్ట్రేటరుగా అనుకుని విభజనతో సతమతమవుతున్న రాష్ట్రాన్ని గాడిన పెడతారనుకుని ఆశించి మద్దతునిచ్చింది. అప్పట్లో మేధావి వర్గం ఈ మద్దతును సమర్ధించింది., కానీ యిక్కడే రాబోయే రోజుల్లో జనసేనకు ఎదురయ్యే పర్యావసానాలను అంచనా వెయ్యలేకపోయింది. అందుకు కారణం రాష్ట్ర క్షేమం కోసం చేసిన త్యాగం అనడంలో అతిశయోక్తి లేదు.

2014లో ఓటమి నుండి బయట పడేసిన జనసేన పార్టీని కాదని టీడీపీ వారి కార్యక్రమాలు, వారు చేపట్టిన ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఖండిస్తూనే ఉన్నా వాటిని పరిగణలోనికి తీసుకోకుండా గతంలో వారికిచ్చిన మద్దతునే అస్త్రంగా చేసుకుని ఇప్పటి అధికారపార్టీ తన ఉనికిని కాపాడుకునేందుకు వారి తప్పులను కప్పిపుచ్చుకుంటూ గత మద్దతును సాకుగా చేసుకుని ప్రజలలో ఒక అస్పష్టమైన పరిస్థితులను సృష్టించి నెగ్గుకొచ్చే ప్రయత్నం చేస్తుంది. ఇక్కడే ప్రజలు గమనించాల్సిన విషయాలు ఒక్కొక్కటిగా చూస్తే.. అసలు మద్దతు ఇవ్వడం వల్ల జనసేనకు ఒరిగింది శూన్యం, టీడీపీ వంటి అవకాశవాద పార్టీతో మిత్రపక్షంగా ఉండడం వల్ల చేసిన ప్రజాపోరాటాలను ప్రజలలోనికి బలంగా తీసుకువెళ్ళి చెప్పుకోలేకపోవడం, ప్రజాక్షేమం ధ్యేయంగా ఉద్భవించిన పార్టీ యొక్క ఉనికిని కొన్ని సంవత్సరాల కాలానికి ధారాదత్తం చెయ్యడం. మద్దతు పొందిన వారి పార్టీ క్యాబినేట్ స్థాయి, కార్యకర్తల నుండి అపవాదులను, అగౌరవాన్ని కూడగట్టుకుంది. ఇప్పటికీ భరిస్తూనే వుంది. ఆ పరిస్థితులే మరొక ప్రణాళికలే లేని వైయస్సార్ పార్టీ విజయం దక్కించుకోవడానికి మార్గం సుగమమయ్యింది. తప్పుడు ప్రణాళికలతో రాష్ట్రాన్ని పాలించి 5 సం. వ్యవధిలో వారి స్థాయిని తగ్గించుకుని ఇప్పటికీ అధికార వ్యామోహంతో అందలమెక్కాలని చూస్తున్న టి.డి.పి వారి వైఖరి ఏమిటి..?? అడ్డగోలుగా సామాన్యుడి నడ్డివిరుస్తూ పక్కవారిని అమ్ముడుపోయారంటూ, ప్రతిపక్షాలంతా ఒకటేనంటూ వారి ఉనికి నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్న అధికారపార్టీ వారి ఎత్తుగడలేమిటి..?? విశ్లేషిద్దాం స్నేహితులారా రండి..!

రాజకీయలు పూర్తిగా 'డబ్బు, మద్యం పంపినీ, పథకాలు, వ్యామోహాలు, కులసమీకరణాలు, సెంటిమెంట్.. ఇలానే సాగిపోతున్నాయి. ఈ పరిస్థితులే రాష్ట్రాన్ని అభివృద్ధికి దూరం చేసాయని గ్రహించకపోతే జరిగే అనర్ధాలు ఎలా ఉంటాయో ప్రత్యక్షంగా అనుభవిస్తున్న ఓటరు అంతరంగాన్ని ఒక్కసారి మదిద్దాం రండి..!!

**త్రిముఖ పోటీని ముందుగా మనం విశ్లేషిద్దాం**

పూర్తిగా అప్రణాళికాయుత చర్యలతో వైయస్సార్ పార్టీ ప్రజాధరణని కోల్పోతూ వస్తుంది. ప్రధాన ప్రతిపక్షం గతంలో చేసిన తప్పులకు, వారి వ్యాపార అవసరాలను దృష్టిలో ఉంచుకుని బలమైన పోరాటాలు జరుపవలసిన చోట, నిలబడి తేల్చుకొవాల్సిన చోట ముఖం చాటేసే విధానాలను అవలంభించింది. ఓటమిని సైతం లెక్క చెయ్యక 8 సం. ప్రజాక్షేత్రంలో ప్రజల తరపున పోరాడి జనంలో స్థానాన్ని పెంచుకుంటూ వస్తుంది జనసేన పార్టీ మాత్రమే. అర్ధికంగా బలమైన పార్టీలుగా ఉన్న అధికార, ప్రతిపక్షపార్టీలకు ఈ పరిస్థితులే మింగుడుపడడం లేదు, అయితే వారికి గల ఆర్ధిక వనరులతో జనసేనకుకు హాని చేసే విషయంలో తప్పుడు ప్రచారాలతో సాగిపోతూ వారి ఉనికిని కాపాడుకుంటున్నారు. పథకాలను ఎరగా వేసి, రాష్ట్ర ఖజానాను ధ్వంసం చేసి రేపటి పరిస్థితులని పూర్తిగా విస్మరించి ప్రకృతిని కొల్లగొడుతూ స్వైరవిహారం చేస్తున్న పార్టీపై గెలుపుని సాధించడం బలమైన ప్రజామార్పు వస్తేనేగాని సాధ్యం కాదు. అయితే ఈలోగా రాష్ట్రం యొక్క పరిస్థితి మరింత దిగజారే పరిస్థితి ఉంది.

సామాన్యుడి జీవితం దుర్భరం అయ్యే పరిస్థితి ఉంది. అందుకే వాటిని ఎదుర్కొనేందుకు ఒక సామాజిక అంశంగా దృష్టిలో పెట్టుకొని పొత్తువైఖరికి సాగే ఆలోచనను కాదనలేని అంశం.

చంద్రబాబు ఆర్ధిక సంస్కరణలు వారి అనుయాయులకు, బాకా ఊదే వారికేనని అందరికీ తెలుసు. అలా చేసే రాష్ట్ర విభజనకు చాలా వరకూ తను కారణమయ్యారు. రెండుకళ్ళు అని చెప్పి తప్పించుకున్నారు. అంతా నేనే అభివృద్ధి చేసానని చెప్పుకొచ్చే ఆయన రాష్ట్రం నలుమూలల అభివృద్ధి ఉండాలని గ్రహించలేకపోవడం ఆయన చెప్పుకొచ్చే విజనరీ అనే ఒక మాయా దండంలోని లోపం. ఆయన తరువాత ఆయన కుమారుడికి పార్టీని అప్పజెప్పి రాజకీయంగా వారి ఉనికిని కాపాడుకోవడంలో చేసే ప్రణాళికలే గానీ రాష్ట్రం క్షేమం పట్టని వైఖరి తనది. ప్రజా సంక్షేమమే ప్రధానమనుకుంటే తన కుమారిడి రాజకీయ భవిష్యత్తుకన్నా.. రాష్ట్ర భవిష్యత్తే ముఖ్యమని తను అనుకునేవారు. లోకేష్ సమర్ధతను బహిరంగంగానే విమర్శించే పరిస్థితుల్లో వాతవరణం కనిపిస్తున్నా పుత్ర వ్యామోహంతో ఆయన తీసుకునే చర్యలు ఏ ఏ పరిస్థితులకు దారితీస్తాయో చూడాలి.

ఇదంతా కాదని.. రాష్ట్ర ప్రగతికి నడుంబిగించిన జనసేనకు తన మద్దతునిచ్చి పుత్రవ్యామోహాన్ని పక్కకునెట్టి సరికొత్త రాజనీతిజ్ఞుడిగా త్యాగానికి పూనుకుని జనసేనకు భేషరతు మద్ధతు ప్రకటిస్తే ఆయన చెప్పుకునే విజనరీ అనే మాటకి పరిపూర్ణత సంతరించుకుంటుంది. రాష్ట్రం మరలా నూతన వైభవానికి చేరువచేసే తనవంతు సాయంలోని త్యాగాన్ని రాజకీయాలు చరిత్రలో పదిలపరుచుకుంటాయి.

#Written By
భాను శ్రీమేఘన.. భానుడు..
ట్విట్టర్ ఐడి : @ravikranthi9273



## కోనసీమ క్రాప్ హాలీడే....

# పాపం వైసీపీదే

(మొదటి పేజీ తరువాయి)

ఉంటుంది. ఫలితంగా ధాన్యం రంగు మారితే ప్రభుత్వం ధర ఇవ్వడం లేదు. ముఖ్యంగా రైతుల నుంచి వినిపిస్తోన్న ప్రధాన డిమాండ్ కూలీ రేట్లు బాగా పెరిగిపోయాయి... జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని కోరుతున్నారు. ఈ డిమాండ్ ఎప్పటి నుంచో వినిపిస్తున్నా ఎందుకో కార్యరూపం దాల్చలేదు. కేవలం ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు, నిర్లక్ష్య ధోరణితోనే ఈ రోజు కోనసీమ రైతాంగానికి ఈ పరిస్థితి దాపురించింది.

**- వైసీపీ నాయకులవి చౌకబారు విమర్శలు**

పంట విరామం ప్రకటించిన రైతులపై వైసీపీ నాయకులు విమర్శలు చేయడం చౌకబారుతనంగా ఉంది. ఇసుక లేదని, భవన నిర్మాణ కార్మికులు రోడ్డెక్కితే వాళ్లనూ ఇలానే తిట్టారు. తల్లిదండ్రుల మార్గనిర్దేశం సరిగాలేకనే 10వ తరగతి విద్యార్థులు ఫెయిల్ అయ్యారని అన్నారు. ఆడబిడ్డ మాన మర్యాదలకు భంగం వాటిల్లితే తల్లి పెంపకం సరిగా లేదని విమర్శలు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చాలని ఉద్యోగులు రోడ్డెక్కితే బాధ్యత లేదని కామెంట్లు చేశారు. ఇలా ఏ సమస్య వచ్చినా రాజకీయ కోణంలో చూడటం తప్ప... సమస్యను పరిష్కరించే మనస్తత్వం లేదు వీళ్లకు. పంట విరామం ప్రకటించిన రైతాంగంపై వైసీపీ నాయకులు రాజకీయ కోణంలో విమర్శలు చేయడం బాధాకరం. రైతు, సోదరులకు, కాలు రైతులకు, రైతు కూలీలకు జనసేన పార్టీ అండగా నిలబడుతుంది. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తుంది.

## విజయదశమి నుంచి

# పవన్ కళ్యాణ్ రాష్ట్రవ్యాప్త యాత్ర

(మొదటి పేజీ తరువాయి)

ఆధ్యక్షతన జరిగిన క్రియాశీలక సభ్యుల బీమా పత్రాలు, కిట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అత్యధిక సభ్యత్వాలు చేసిన వాలంటీర్లను స్వయంగా మెమెంటోలు ఇచ్చి సత్కరించారు. పవన్ కళ్యాణ్ తరపున వారిని అభినందించారు. అనంతరం క్రియాశీలక సభ్యులను ఉద్దేశించి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రతి క్రియాశీలక సభ్యుడు సిద్ధంగా ఉండాలి. పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ పార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి. రాష్ట్ర ప్రజలంతా జగన్ రెడ్డికి ఇంకోసారి ఓటు వేయకూడదని ఎప్పుడో నిర్ణయించుకున్నారు. జులై మాసానికల్లా గ్రామ కమిటీలు, పట్టణ, వార్డు స్థాయి కమిటీలు ఏర్పాటు ప్రక్రియ పూర్తి చేసుకోవాలి. రాబోయే రోజుల్లో పార్టీ తరపున మరిన్ని కార్యక్రమాలు చేపట్టబోతున్నాం. కష్టకాలంలో, ఎవరూ నమ్మని సమయంలో మీరంతా పార్టీకి అండగా నిలబడ్డారు. పార్టీ నిర్మాణ సమయంలోనూ పవన్ కళ్యాణ్ మాటకు గౌరవం ఇచ్చి, ఆయన ఇచ్చిన ప్రతి పిలుపుకీ స్పందించారు. జనసేన పార్టీవి స్వార్థంతో కూడిన రాజకీయాలు కావు. జనసేన పార్టీ అవకాశవాద రాజకీయాలు చేయదు. ఏ కార్యక్రమం చేసినా అది ఎన్నికల సమయంలో ఓట్లు సాధించేందుకు ఉపయోగపడుతుందా లేదా అని ఆలోచించలేదు. అటువంటి రాజకీయాలు ఎప్పుడూ చేయలేదు. జనసేన పార్టీకి నిజాయితీగా ఒక సమస్య పరిష్కారం కోసం పని చేయాలన్న ఆలోచన మినహా మరే ఆలోచన ఉండదు.

**దుర్మార్గ రాజకీయ వ్యవస్థలో మార్పే మన లక్ష్యం**

కరోనా తీవ్రంగా ఉన్న సమయంలో క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం మొదలుపెట్టాం. జనసైనికులు అద్భుతంగా స్పందించారు. ఓ వైపు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూనే పవన్ కళ్యాణ్ ఆదేశాలను ముందుకు తీసుకువెళ్లారు. జనసేన పార్టీ గొప్పతనం జనసైనికులే. వారు కోరేది ఒక బలమైన మార్పు. రాజకీయ వ్యవస్థ దుర్మార్గంగా కొంతే మంది పెద్ద వ్యక్తుల కోసమే పని చేస్తుంది. అలాంటి వ్యవస్థల్ని మార్చాలన్న లక్ష్యంతో ప్రతి జనసైనికుడు పని చేస్తున్నారు.

**సీఎం సొంత జిల్లాలో 132మంది కౌలు రైతులు ఆత్మహత్య**

క్రియాశీలక సభ్యులంతా గ్రామాల్లో తిరగండి. ప్రజలతో మాట్లాడండి. గతంలో ఏ పార్టీ నాయకుడు తన సొంత డబ్బు వెచ్చించి ప్రజల్ని ఆదుకున్న దాఖలాలు లేవు. అంత మెజారిటీ కట్టబెట్టిన ముఖ్యమంత్రి సొంత జిల్లాలో 132 మంది కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే ఈ దిక్కుమాలిన ప్రభుత్వం ఆదుకున్న దాఖలాలు లేవు. సొంత నియోజకవర్గం పులివెందులలో 13 మంది ఆత్మహత్యకు పాల్పడితే పట్టించుకోలేదు. రాష్ట్ర ప్రజలు 151 స్థానాలతో భారీ మెజారిటీ కట్టబెడితే ఆయన తాడేపల్లి ప్యాలెస్‌కి పరిమితమై ప్రజలు కష్టాలు పడుతుంటే చోద్యం చూస్తున్నారు. అలాంటి పరిస్థితుల్లో పవన్ కళ్యాణ్ ఆపదలో ఉన్న కాలు రైతుల కుటుంబాలకు ఒక భరోసా కల్పించేందుకు ఓ మంచి కార్యక్రమం చేపడదామని నిర్ణయించారు. మొదట్లో చనిపోయిన రైతుల సంఖ్య 500 ఉంటుందని అనుకున్నాం. రైట్ టూ ఇన్ఫర్మేషన్ యాక్ట్ ద్వారా సమాచారం సేకరిస్తే రాష్ట్ర వ్యాప్తంగా 3 వేల మందికి పైగా కౌలు రైతులు ఆత్మహ్యత్య చేసుకున్నారని తెలిసింది. మొదట మా పరిపాలన చాలా గొప్పగా ఉంది. మా పాలనలో ఆ పరిస్థితీ లేదన్న వారు పవన్ కళ్యాణ్ జిల్లాల్లో పర్యటిస్తుంటే రాత్రికి రాత్రి బాధితుల ఖాతాల్లో డబ్బు జమ చేస్తున్నారు. ప్రభుత్వం మిమల్ని ఆదుకుంటుందని మభ్యపెట్టి వారిని పవన్ కళ్యాణ్ సభలకు రాకుండా ఆపడానికి ప్రయత్నించారు. ఫ్యాక్షన్ రాజకీయాలు రాజ్యమేలే నంద్యాల లాంటి ప్రాంతంలో రైతులు, మహిళలు అలాంటి పరిస్థితులను ఎదిరించి రచ్చబండ కార్యక్రమానికి హాజరయ్యారు. రాష్ట్రంలో చూస్తే ఒక్క అభివృద్ధి కార్యక్రమమూ లేదు. ఒక్క రోడ్డు వేసింది లేదు. కనీసం గ్రామాల్లో ఒక్క తట్ట మట్టితో గుంతలు పూడ్చింది లేదు. అలాంటి పరిస్థితుల్లో పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రోడ్లకు మరమ్మతులు చేపట్టే కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టాం. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు అండగా నిలబడుతున్నాం. ఉదయం తెనాలిలో ప్రమాదవశాత్తు మరణించిన సుబ్రహ్మణ్యం అనే కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించినప్పుడు అతను ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడం వల్ల చనిపోయినట్టు తెలిసింది. అలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం నుంచి గానీ, కనీసం ఆర్టీసీ యాజమాన్యం నుంచి గాని ఆ కుటుంబాన్ని పరామర్శించిన దాఖలాలు లేవు. కనీసం పరిహారం అందించలేదు. ప్రతి ప్రజా సమస్యలో అండగా నిలబడే వ్యక్తి పవన్ కళ్యాణ్. రాబోయే రోజుల్లో పార్టీ తరపున ప్రజల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టబోతున్నాం.

**పోలీసుల్ని వెంటబెట్టుకుని తిరిగితే ప్రజా సమస్యలు ఏం తెలుస్తాయి?**

ప్రజా జీవితంలో అంతిమ తీర్పు ప్రజలదే. పోలీసులను వెంటబెట్టుకుని గడప గడపకు తిరిగితే ప్రజా సమస్యలు ఏం తెలుస్తాయి. నిజాయితీగా ప్రజల ఇళ్లకు వెళ్తే ఈ ప్రభుత్వంతో వారు పడుతున్న ఇబ్బందులేంటో చెబుతారు. 151 సీట్లు చాలలేదు 175 సీట్లు రావాలని కలలు కంటున్నారు. జగన రెడ్డికి ఈసారి 30 సీట్లు వస్తే గొప్ప.

**అభద్రతా భావంతో అక్రమ కేసులు పెడుతున్నారు**

మనం నినాదాలకే పరిమితం అయితే సరిపోదు. మన మిత్రులు, సన్నిహితులను పార్టీలోకి ఆహ్వానించాలి. ప్రతి ఒక్కరికీ అండగా నిలబడేలా ప్రణాళికలు రూపొందించుకోవాలి. ఈ రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ నాయకత్వం అవసరం. అందుకోసం ప్రతి ఒక్కరు శక్తివంచన లేకుండా కృషి చేయాలి. బయటికి వస్తే ప్రభుత్వంలో ఉన్న వారు కేసులు పెట్టి పధిస్తున్నారు. అభద్రతా భావంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు. మీ కోసం పవన్ కళ్యాణ్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో, ప్రతి పోలీస్ స్టేషన్ లో ఒక అడ్వకేట్ అందుబాటులో ఉండే విధంగా న్యాయ విభాగాన్ని ఏర్పాటు చేశారు. మిమ్మల్ని ఏ మాత్రం ఇబ్బంది పెట్టినా పార్టీ నాయకులకు సమాచారం ఇవ్వండి. దొంగ కేసులు పెట్టే వారిని ఎదుర్కొనేందుకు పార్టీ సిద్ధంగా ఉంది. అవసరం అయితే కోర్టుకి వెళ్లి మీ కోసం నిలబడుతుంది.

**దుష్ప్రచారాలు నమ్మొద్దు... వ్యక్తిగతాలకు పోవద్దు**

పార్టీ అధ్యక్షుల వారి మీద చేసే దుష్ప్రచారాలు నమ్మవద్దు. గతంలోనూ ఇలాంటి ప్రచారాలు చేశారు. ఇప్పుడు అమలాపురంలో పార్టీ మీద అలాంటి కుట్రలు మొదలు పెట్టారు. అక్కడ జరిగింది ప్రభుత్వ కుట్ర. కేవలం ఓట్ల కోసం సమాజంలో వర్గాలను చీల్చే కుట్ర పన్నారు. ఒక రాష్ట్ర మంత్రి ఇంటి మీద దాడి చేసే పరిస్థితి ఉంటే తప్పుకుండా పోలీసులకు ముందే సమాచారం ఉంటుంది. కాకినాడలో అధికార పార్టీ ఎమ్మెల్యే అధ్యక్షుల వారి మీద అనుచిత వ్యాఖ్యలు చేయడంతోపాటు పార్టీ శ్రేణుల మీద దాడులకు పాల్పడినప్పుడు వారిని పరామర్శించేందుకు జిల్లాకు వెళ్తుంటే మొత్తం 144 సెక్షన్ విధించారు. విశాఖ ఎయిర్ పోర్టులోనే పవన్ కళ్యాణ్‌ని ఆపుతారేమో అన్న భావన కలిగించారు. అలాంటిది మంత్రి, ఎమ్మెల్యే మీద దాడి జరిగితే ఇప్పటి వరకు ముఖ్యమంత్రి నుంచి స్పందన లేదు. ముఖ్యమంత్రి మనసులో ఎలాంటి దురాశ ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలి. జనసేన శ్రేణులు కేవలం ప్రజా సమస్యల మీద మాత్రమే స్పందించండి. వ్యక్తిగతాలకు పోవద్దు" అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ విభాగం కన్వీనర్ కళ్యాణం శివశ్రీనివాస్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలానీ, గుంటూరు నగర అధ్యక్షులు నేరెళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నారీస్వరం

# అన్నదాతల పంట విరామం

మట్టిని నమ్ముకుని సేద్యం చేస్తూ పరుల కోసం పట్టెడన్నం పండించే పనివాడుగా మారి రేయీ పగలు, తన రెక్కల కష్టంతో దుక్కిదున్ని సాగు చేసి దిక్కులనే నమ్ముకొని పుడమి ఒడిలో పండిన పంటను ఆకలి తీర్చే అమృతంగా మార్చి మనకు అందించే అన్న దాతలు సహాయం అందక నిస్సహాయులుగా సెలవు తీసుకున్నారు. నిరంతరం మట్టితో సావాసం చేసే మట్టి మనుషులు తట్టుకోలేని కష్టంగా భావించి విరామం తీసుకున్నారు. ఈ వైఫల్యం ఎవరిది? ప్రభుత్వాలు మారుతున్నాయి. కానీ, రైతుల తల రాతలు మారటం లేదు. ప్రభుత్వాలు అందించే ప్రోత్సాహకాలు ప్రచారానికే కానీ రైతు విచారం తీర్చట్లేదు. ఆరుగాలం కష్టించి పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేవు, ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి సరైన ధరలు ఇవ్వకపోగా రెండు ఏళ్లుగా సమయానికి ఆ సొమ్మును రైతులకు చెల్లించటం లేదు. పైకం చేతికి రాకుండానే పంట సాగు చేయాలంటే అప్పులు చేయాలి. భారీగా పెరిగిన విత్తనాలు, ఎరువులు, డీజిల్ ధరలు, రైతు కూలీలకు చెల్లించాలని కూలీ పెరిగింది. ఖర్చులు రెట్టింపు అయ్యాయి. కానీ ఆదాయం రెట్టింపు రావటం లేదు, నష్టాలతో వ్యవసాయం చేయటం కష్టంగా మారిపోయింది. పైగా పంట కాల్వల మీద ఆధార పడే వ్యవసాయం చేస్తారు. కాల్వలలో నీరు వదిలితే సరి పోతుందనే ధోరణిలో ప్రభుత్వం ఉంది నిర్వహణ తీరు లేదు., పంట కాల్వలకు మరమ్మత్తులు లేదు, కాల్వలలో నిండిన పూడికను తొలగించట్లేదు, ఈ పరిస్థితి వల్ల వర్షాలకు పంట కాల్వలు నిండిపోతే పైర్లు మునిగిపోతాయి. నాట్లు వేయలేరు, సాగు చేయలేరు కొన్ని ప్రాంతాలకు నీరు అందదు, అందిన చోట్లలో సాగుకు నీరు సరి పడినంత ఉందని ధైర్యం చేసి సాగు చేసినా ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట కోసే సమయానికి వర్షాలు వచ్చి వరదలు ముంచెత్తటం, తుఫాన్లు రావటం అతివృష్టి వల్ల, అనావృష్టి వల్ల కొన్నిసార్లు రైతులు నష్టపోక తప్పటం లేదు. వ్యవసాయానికి పెట్టుబడి అధికం రాబడి స్వల్పం రైతుకు తీరని నష్టంగా మారిపోయింది. ప్రభుత్వం అందించే ఇన్ పుట్ సబ్సిడీ, పంట నష్టానికి చెల్లించే చెల్లింపులు ప్రకటనలకు, ప్రచారానికే పరిమితం అవుతున్నాయి అన్నదాతకు ఆసరా కల్పించట్లేదు. రైతు దేశానికి వెన్నెముక, రైతే రాజు అంటూ రైతు పేరును పార్టీకి పెట్టుకుని రైతులకు అండగా ఉంటాం అని నమ్మించి ఇప్పుడు ఆ రైతు వెన్ను విరిచేస్తున్నది ఈ ప్రభుత్వం. రైతుల పట్ల బాధ్యత మరిచి లోపభూయిష్ట విధానాలతో, మట్టిని నమ్ముకొన్నా మలినం అంటని మనిషి, మనసులకు రాయితీలు కల్పించుటకు కులాన్ని అంటగట్టింది ఈ ప్రభుత్వం. ప్రతి సంవత్సరం 12500 రైతు భరోసాగా ఇస్తామని వాగ్దానం చేసి, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 6000 కలిపి 13500 ఇస్తుంది. ఇచ్చిన హామీ ప్రకారం 18500 ఇవ్వాల్సిన చోట 5000 తగ్గించి ఇస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పచ్చని పైర్లతో కళ కళలా డాల్సిన పొలాలు బీడు వారి ఆదుకునే అండ కోసం ఎదురు చూస్తు న్నాయి. భూమాతను నమ్మి నిరంతర శ్రమతో సాగుబడి చేస్తే దళారీ వ్యవస్థతో దగా మోసం, రాబడి లేని సాగు బడి వల్ల బ్రతుకులు భారమ వుతుంటే అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి పాలనా వ్యవస్థ లోపాల వల్ల ప్రాణాలు బలి తీసుకుంటున్నారు. ఒకప్పుడు వ్యవసాయం వ్యాపా రం లాగా లాభాలు ఇచ్చేది. నేడు పెరిగిన వ్యయంతో నష్టం తెచ్చిపెడుతుంది నష్టం భరించటం కన్నా విరామం ప్రకటించటమే మేలు అనుకొని మూకుమ్మడిగా వ్యవసాయనికి విరామం పెట్టారు. దిగుబడి ఎక్కువ అం దించే ఖరీఫ్ ఒక పంట వేయకపోతే రైతులకు మాత్రమే నష్టం కాదు సామాన్యులకు భారం. ధాన్యం కొరత ఏర్పడుతుంది ధరలు పెరుగు తాయి, ఏది ఏమైనా పంట విరామం ప్రభుత్వ వైఫల్యమే. రైతు లేనిదే రాజ్యం ఉండదు, ప్రకృతి వైపరీత్యాలు తట్టుకొని సాగుబడి చేసి దిగుబడి లేక ప్రాణాలను సైతం పణంగా పెట్టే అన్నదాత కంట కన్నీరు పెట్టని కలల రాజ్యం కావాలి. ఒక రైతు కన్నీరు తుడవగలిగితే నా జన్మ సార్థ కం అయినట్లే అని ప్రజా పోరాట యాత్ర సమయంలో పవన్ కళ్యాణ్ అన్నారు. నేడు 3000 మంది కౌలు రైతుల కుటుంబాల కన్నీరు తుడు స్తున్నారు. ఆకలి తీర్చే అన్నదాతకు గిట్టుబాటు ధర కల్పిస్తే ఆత్మ హత్య లు ఉండవు. వ్యవసాయానికి సాయం కాదు పూర్తి సహకారం అందించాలి.

**రైతు బాగుంటే రాష్ట్రమే కాదు దేశమే సుభిక్షంగా ఉంటుంది.**

**- నారీశ్వరం టీం**

# ప్రభుత్వ వైఫల్యాలతోనే విద్యార్థులను ఫెయిల్ చేశారు

**అనంతపురం, (జనస్వరం) :** పదవ తరగతి విద్యార్థుల జీవితాలతో ఆటలాడిన రాష్ట్ర ప్రభుత్వం? అమ్మ ఒడి రూపంలో పిల్లలకు తల్లులకు కొంతమేర డబ్బు లు ఇచ్చి, వివిధ రూపాల్లో ఆ డబ్బుల్ని లాక్కొంటున్నా రాష్ట్ర ప్రభుత్వం? పదవ తరగతి విద్యార్థుల పరీక్షల్లో కావాలని మార్కులు తక్కువ వేసి ఫెయిల్ చేసి సప్ల మెంటరీ ఎగ్జామ్ పేరుతో, రివల్యూషన్, రీకలెక్షన్ పేరుతో పిల్లల తల్లిదండ్రుల దగ్గర డబ్బు లాగే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని అర్థమైపోయింది. రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి పాసై ఇంటర్మీడియట్ కు విద్యార్థులు వెళితే విద్యా దీవెన కింద డబ్బులు పిల్లల తల్లిదండ్రుల అకౌంట్ లోకి వేయాల్సి వస్తుందని కావాలనే నేడు రెండు లక్షల మంది విద్యార్థులను ఫెయిల్ చేసింది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేటి వరకు డీఎస్సీ నిర్వహించకపోవడం, ఉపాధ్యాయుల కొరత, ఉపాధ్యాయులు తమకు రావలసిన న్యాయమైన పిఆర్సి, అలవెన్సులు విషయంలో ప్రభుత్వంతో గొడవకుదిగి మనోవేదనతో సక్రమంగా పిల్లలకు విద్యా బోధన చేయకపోవడం వల్ల రాష్ట్రంలో పదో తరగతి పిల్లలకు ఈ దౌర్భాగ్య స్థితి దాపురించిందని జయరాం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవ లం గొప్పలు చెప్పుకుంటూ, ప్రకటనల పిచ్చి పట్టి.. క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధి లేకుండా విద్యార్థుల పట్ల బాధ్యత లేకుండా నూతన విద్యా విధానం పేరుతో శాస్త్రీయత లేకుండా జగన్మోహన్ రెడ్డి అనుచిత నిర్ణయాల వల్ల విద్యార్థుల పరి స్థితి అగమ్యగోచరంగా తయారయింది. విద్యార్థుల పట్ల అశ్రద్ధతో వ్యవహ రించడం దుర్మార్గ, నీచమైన చర్య. రాష్ట్ర ప్రభుత్వానికి, విద్యా శాఖ మంత్రికి చిత్తశుద్ధి ఉంటే పరీక్ష ఫీజు వసూలు చేయకుండా పిల్లలకు సప్లిమెంటరీ ఎగ్జామ్ నిర్వహించాలి. పిల్లల తల్లిదండ్రులతో ఎటువంటి రుసుము వసూలు చేయకుండా రివల్యూషన్, రీకౌంటింగ్ నిర్వచించి ప్రభుత్వం చేసిన తప్పుల్ని సరిదిద్దుకోవాలని జనసేనపార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో అంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి, లీగల్ సెల్ అధ్యక్షుడు మురళీకృష్ణ, జనసేన నాయకులు పాలగిరి చరణ్ తేజ్ పాల్గొన్నారు.

# రాప్తాడులో అట్టహాసంగా క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ

(మొదటిపేజీ తరువాయి)

దీనివలన జనసేనపార్టీలో సభ్యత్వం తీసుకున్న వారిలో ఎవరైనా దురదృష్టవశాత్తు ప్రమాదాలలో మృతి చెందితే పార్టీ తరుపున వారికి రూ. 5 లక్షల సహాయం అందిస్తారని పేర్కొన్నారు. ఒకవేళ ప్రమాదాలలో ఎవరైనా గాయపడితే రూ. 50 వేల రూపాయల వరకు ఆర్థిక సహాయం అందుతుందన్నారు. దేశంలో మొట్టమొదట సారిగా రూ. 5 లక్షలతో ప్రమాద భీమా కార్యకర్తలకు అందించడం జనసేన పార్టీకే సాధ్యమన్నారు. క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న వారిని ఉద్దేశించి మాట్లాడుతూ రాజకీయం డబ్బుతో ముడిపడిన వ్యవస్థ అని రాజకీయలవైపు కన్నెత్తి చూడలంటేనే భయపడేవారిని సైతం ఎంతో మంది యువకులకు ఆవకాశం కల్పించిన పార్టీ జనసేన అని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యువతలో ప్రశ్నించేతత్వం రావాలని అప్పుడే అవినీతి జరగకుండా పారదర్శకంగా అభివృద్ధి పనులు సక్రమంగా జరుగుతాయని తెలిపారు. నేటి వ్యవస్థ మార్పుకోసం జరుగుతున్న ఉద్యమాల్లో యువతరమే సింహభాగంగా సాగుతుందని భావి భారత నిర్మాణం యువత చేతుల్లోనే ఉందని గుర్తుచేశారు. దేశానికి యువత ప్రధాన సంపద బలమైన ఆయుధం లాంటి వారని అన్నారు. ప్రతి ఒక్కరూ రాప్తాడు నియోజకవర్గంలో జనసేనపార్టీ అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేనపార్టీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికి బలంగా తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. రాప్తాడు నియోజకవర్గంలో గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. 11 వ తేదీన ఆత్మకూరు, కనగానపల్లి, 12 వ తేదీన రామగిరి చెన్నేకొత్తపల్లి మండలాల్లో ఘన విజయంగా జనసేనపార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ చేయడానికి సన్నాహాలు చేశామన్నారు. అత్యధిక క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేయించిన సాకే నరేష్ ను అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. అలాగే కళ్యాణ్ పంపిన ప్రశంసాపత్రాన్ని అందించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించిన ఎర్రిసామిని అభినందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి నారాయణ స్వామి, జిల్లా ప్రచార కార్యదర్శులు రమణ, మధు, వెంకటేష్, రాప్తాడు మండల అధ్యక్షుడు మహేశ్, అనంతపురం రూరల్ మండల అధ్యక్షుడు రామాంజినేయులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ లేఖతో సూర్యచంద్ర నిరాహారదీక్ష విరమణ

(మొదటిపేజీ తరువాయి)

సమయంలో సూర్య చంద్ర దంపతులు దీక్షను విరమించేందుకు అంగీకరించారు. జనసేనపార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్, కాకినాడ రూరల్ నియోజకవర్గ ఇన్ ఛార్జి పంతం నానాజీలు వెంగయమ్మపురం చేరుకుని నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. దుర్గేష్ మాట్లాడుతూ జిల్లాలో ఇటువంటి అవినీతి అక్ర మాలు బయటపెట్టేందుకు జనసేనపార్టీ ముందుంటుందన్నారు. ఉపాధి కూలీలు, గ్రామస్థులు జన సైనికులు ఆనందంతో బాణసంచా కాల్చారు. అనం తరం 108 వాహనంలో జగ్గంపేట ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సీఐ సూర్య అప్పారావు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. అంబుడ్స్ మెన్ నివేదిక అధారంగా డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంటూ ఉన్న లేఖను సోమవారం రాత్రి అధికారులు సూర్యచంద్ర వద్దకు తీసుకెళ్లారు. పరిశీలించిన ఆయన లేఖ మొత్తం డ్వామా పీడీ విడుదల చేసినట్లు ఉండడంతో దీనిపై కలెక్టర్ స్వయంగా ఉత్తర్వులు జారీ చేసేవరకు తాను దీక్షను విరమించబోనని పట్టుబట్టారు. అనంతరం రాత్రి కలెక్టర్ సంతకంతో కూడిన లేఖ రావడంతో దీక్ష విరమించారు. గ్రామ ప్రజలు, జనసైనికులు సూర్యచంద్ర పోరాట పటిమను అభినందిస్తున్నారు.

# పాలన చేతకాక ముందస్తు ఎన్నికలకు సిద్ధమవుతున్నారు

- విజయదశమి నుంచి పవన్ కళ్యాణ్ యాత్ర
- ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తాం
- వచ్చే కదాని మార్చి నాటికి ఎన్నికలు పెట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది
- జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్

**అమరావతి, (జనస్వరం) :** రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చేశారు. సంక్షేమం పేరుతో దివాలా తీయించారు. కనీసం బయట అడుగు కూడా పెట్టని ఈ వర్క్ ఫ్రమ్ హెూమ్ ముఖ్యమంత్రి ఇక చేసేది ఏమి లేక వచ్చే ఏడాది మార్చి నాటికి ముందస్తు ఎన్నికలకు సిద్ధం అయ్యారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల. కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. మంగళగిరిలోని జనసేన పార్టీ రాష్ట్ర ప్రదాన కార్యాలయంలో శుక్రవారం నాదెండ్ల మనేహర్ విలేకరులతో మాట్లాడుతూ "ఇప్పటికి సంక్షేమం పేరుతో పరిమితికి మించి అప్పులు చేశారు. ఇక ఎక్కడా అప్పు పుట్టి పరిస్థితి కూడా లేదు. మరో పక్క ప్రజల్లో నానాటికీ ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కువవుతోంది. ఇవన్నీ ఎదుర్కోలేని ఈ ముఖ్యమంత్రి ముందస్తు ఎన్నికలకు ముహూర్తం పెట్టుకున్నారు.



**అసమర్థ ముఖ్యమంత్రి**

అద్భురంగా పాలించమని ప్రజలంతా ఏకపక్షంగా 151 ఎమ్మెల్యే సీట్లను కట్టటెడితే, కనీసం దానిని కూడా గౌరవప్రదంగా చేయలేని అసమర్థ ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి ఉండడం విచారకరం. ప్రజలకు ఉపయోగపడని అభివృద్ధి కార్యక్రమాల పేరు చెబుతూ కేవలం ప్రభుత్వం పత్రికా ప్రకటనలకు పరిమితమైంది. వాటిని చూసే అద్భుతమైన పాలన అని మురిసిపోతోంది. ఒక పక్క ప్రజాప్రతినిదులు. ప్రజల్లోకి వెళ్తుంటి బలమైన నిరసన సెగ తగులుతోంది. మరో పక్క తీసుకొచ్చిన అప్పులతో మరో ఏడాది రాష్ట్రాన్ని నడపలేం అని ఈ ముఖ్యమంత్రికి అర్థం అయ్యింది. అందుకే ముందస్తు ఎన్నికలకు సిద్ధమయ్యారు. కచ్చితంగా ఈ ప్రబా వ్యతిరేక ప్రభుత్వంపై పోరాడుతాం. కులాల మధ్య కుంపట్లు రాజేసి ఓట్ల రాజకీయం చేయడానికి ఈ ప్రభుత్వం కుట్ర పన్నింది. పాలనా లోపాలను కప్పిపుచ్చుకునేందుకే రకరకాల వివాదాలు తీసుకువచ్చి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోంది.

**ఇక పోరాటమే శరణ్యం**

ప్రజా కోర్టులోనే ప్రభుత్వ వ్యతిరేకతను ఎత్తి చూపుతాం. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ విజయదశమి నుంచి చేపట్టబోయే. యాత్ర నభూతోన భవిష్యత్ అన్న రీతిన సాగబోతుంది. ప్రజా కమం కోసం, పార్టీ బలోపేతం కోసం క్షేత్రస్థాయిలో పవన్ కళ్యాణ్ అహర్నిశలు పని చేసిందుకు సిద్ధమవుతున్నారు. విజయ దశమి నుంచి చేపట్టబోయే యాత్ర ద్వారా ప్రభుత్వ తప్పిదాలను ప్రజల ముందు ఉంచుదాం. పార్టీ శ్రేణులు సైతం యాద్రలో ఉత్సాహంగా పాల్గొనాల"ని స్పష్టం చేశారు.

## తిరుమల కొండపైకి భజన బృందాలను అనుమతించడం లేదు

### పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్‌ని కలిసిన జానపద వృత్తి కళాకారుల సంఘం ప్రతినిధులు



**అమరావతి, (జనస్వరం) :** తిరుమల కొండపై హరినామ సంకీర్తన భజన బృందాలను అనుమతించడం లేదని, టీటీడీ ఈవో ధర్మారెడ్డి వైఖరి వల్ల వేలాది మంది భజన కళాకారులు ఇబ్బందులు పడుతున్నారని జానపద వృత్తి కళాకారుల సంఘం ప్రతినిధులు వాపోయారు. శుక్రవారం సాయంత్రం జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్‌ని కలిసి తమ బాధలను చెప్పుకొన్నారు. ఈ మేరకు వినతి పత్రం అందించారు. నలబై ఏళ్లుగా ఉన్న సంప్రదాయాన్ని టీటీడీ కాలరాయాలని చూస్తోందన్నారు. ఆరోపిందారు. తిరుమల కొండపై ఏడాదికి 4320 భజన బృందాలు హరినామ. సంకీర్తనలో ఉండేవని, వారిని ఇప్పుడు కొండపైన ఆ సంప్రదాయాన్ని ఆపేశారన్నారు. ఈ సమస్యను జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు.



## పెద్దలంక గ్రామ జనసైనికుల ఆత్మీయ సమావేశం



**రామచంద్రపురం, (జనస్వరం)** : రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు కాజులూరు మండలం పెదలంక గ్రామంలోని గ్రామ స్థాయి కమిటీలు ఏర్పాటు చేయుటకు కాజులూరు మండల అధ్యక్షులు బొండా వెంకన్న ఆధ్వర్యంలో జనసేన నాయకులు, జనసైనికులు ఆ గ్రామ పెద్దలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు లకాని క్రిష్ణ చైతన్య, బొండా వెంకట నరసింహ నాయుడు తదితర పెదలంక గ్రామం జనసేన నాయకులు జనసైనికులు పాల్గొనడం జరిగింది..

## మండల అధ్యక్షుడుని పరామర్శించిన ముక్క శ్రీనివాసరావు

**విశాఖపట్నం (జనస్వరం)** : జనసేనపార్టీ సీనియర్ నాయకుడు తుని మండలం అధ్యక్షుడు ధారకొండ వెంకటరమణ ఆరోగ్యం బాగోలేదని తెలుసుకున్న ఉత్తరాంధ్ర జనసేన సీనియర్ నాయకులు ముక్క శ్రీనివాసరావు వైజాగ్ కేర్ హాస్పిటల్ కి వెళ్లి వెంకటరమణ ఆరోగ్యా పరిస్థితి అడిగి తెలుసుకున్న ముక్క శ్రీనివాసరావు ధైర్యాన్ని ఇచ్చారు. అన్నీ విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## వైసీపీకి రాజీనామా చేసి జనసేనలో చేరిక



**మంగళగిరి ( జనస్వరం )** : జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆహ్వానం మేరకు జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ పీఏసీ చైర్మెన్ నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా ఉత్తరాంధ్ర జిల్లాల అధికార ప్రతినిధి, ఎలమంచిలి నియోజకవర్గ ఇంచార్జ్ సుందరపు విజయ్ ఆధ్వర్యంలో జిల్లా మత్స్యకార నాయకుడు చోడిపల్లి అప్పారావు జనసేన పార్టీలో చేరారు. అనంతరం పూడిమడక మత్స్యకారుల ప్రధాన సమస్యలను, ఏపిఐఐసి పైపు లైన్ ప్యాకేజీ, బ్రాండిక్స్ పెండింగ్ ప్యాకేజీ సమస్యలపై, పీఏసీ చైర్మెన్ కువినతి పత్రం సమర్పించారు. పూడిమడక మత్స్యకారులకు జనసేన పార్టీ అండగా ఉండటంతో పాటుగా త్వరలోనే పూడిమడక గ్రామంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కళ్యాణ్ పర్యటిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోగాజువాక ఇంచార్జ్ కోన తాతారావు, చోడవరం ఇంచార్జ్ పివిఎస్ ఎన్ రాజు, భీమిలి ఇంచార్జ్ పంచకర్ల సందీప్, సుందరపు సతీష్ కుమార్, మరియు జనసేన వీర మహిళ మోటూరి శ్రీవాణి ఎమ్.జె.పురం సర్పంచ్ ప్రసాద్, బొద్దపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద పెళ్లి కూమార్తెకు సహాయం అందించిన జనసేన నాయకులు




**పాయకరావుపేట (జనస్వరం)** : పాయకరావుపేట పోలిస్ స్టేషన్ పనిమనిషిగా చేస్తున్న మహిళా నిరుపేద కుటుంబం అవ్వడంతో, ఆమె కూమార్తె పెళ్లికి నక్కపల్లి సిఐ మరియు పాయకరావుపేట ఎస్ ఐ, వారి సిబ్బంది అందరూ కలిసి పెళ్లికి సారి సమకూర్చారు. ఇంతటి మంచి కార్యక్రమంలో తనవంతుగా జనసేన సీనియర్ నాయకులు గెడ్డం బుజ్జి సాయం చేశారు. దీనిని జనసేన యువ నాయకులు గెడ్డం చైతన్య, సిఐ మరియు ఎస్ ఐ సమక్షంలో అందజేశారు.

# జనసేనపార్టీలోకి టీడీపీ నాయకులు చేరిక



**మంగళగిరి, (జనస్వరం)** : గుంటూరు జిల్లా మంగళగిరిలో చిల్లపల్లి నాగేశ్వరావు కళ్యాణ మండపంలో టిడిపి నాయకులు షేక్ సుభాని, షేక్ సుభాని యూత్ సభ్యులు సుమారు 150 మంది చిల్లపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బేతపూడి విజయ్ శేఖర్, జనసేన పార్టీ చేనేత వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వతం మధు, జనసేన పార్టీ చేనేత వికాస విభాగం రాష్ట్ర కార్యదర్శి జంజనం సాంబశివరావు, MTMC కోఆర్డినేటర్ మునగపాటి మారుతీరావు, మంగళగిరి మండల అధ్యక్షులు వాసా శ్రీనివాసరావు, దుగ్గిరాల మండల అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరావు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు తుమ్మపూడి నరసింహారావు, దాసరి శివ నాగేంద్రం, శెట్టి రామకృష్ణ, శ్రీధర్, చిల్లపల్లి యూత్ అధ్యక్షులు నందం మోహన్ రావు, ఉపాధ్యక్షులు మేకల, ప్రధాన కార్యదర్శి వజీర్ భాష, మేకల చంద్రశేఖర్, పవన్ కుమార్, గంజి రమేష్, తంబి, మోహన్ కృష్ణ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు వేశారు అంచులు పూడ్చడం మర్చిపోయారా!



**విశాఖపట్నం ( జనస్వరం )** : అచ్యుతాపురం మండలం మడుతూరు జంక్షన్ నుండి రాజన్నపాలెం వరకు వెళ్ళే రోడ్డులో ఇటీవల రోడ్డు మరమ్మతులు జరిపి ఉన్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న అంచులను గ్రావెల్ తో పూడ్చకపోవడంతో ప్రతి రోజు ఆ రోడ్డులో ప్రయాణిస్తున్న ముఖ్యంగా ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ రోడ్డులో బార్క్ పరిశ్రమ ఉండటం దానికి ప్రతిరోజు వందల లారీలలో గ్రావెల్ లారీలు తిరగడం అదే విధంగా తంతడి పర్యాటక ప్రాంతం కావడంతో నిత్యం రద్దీ గా ఉండటంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై జనసేన వీరమహిళ మోటూరు శ్రీవేణి ఆధ్వర్యంలో మడుతూరు జనసైనికులు నిరసన తెలిపి వెంటనే అంచులు పూడ్చాలని డిమాండ్ చేశారు. తదనంతరం అచ్యుతాపురం మండలాభివృద్ధి అధికారిణిని వారి కలిసి వినతిపత్రం అందచేసి రోడ్లు భవనాలు ఇంజనీర్ వారి దృష్టికి తీసుకెళ్లి గుత్తేదారులతో మాట్లాడి రోడ్డుకు ఇరువైపులా గ్రావెల్ తో పూడ్చేలాగా ఆదేశాలు ఇచ్చి ప్రమాదాలు జరగకుండా చూడాలని జనసేన పార్టీ తరపున కోరారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు దేశంశెట్టి శశిధర్, నీరుకొండ సంతోష్, బలిరెడ్డి పూర్ణ, శనివాడ నాగు, మాసారపు చింతలనాయుడు మరిశా నానాజీ, గంధం నానాజీ, పారిపల్లి చంటి, బొర్రా బాబురావు పాల్గొన్నారు.

# కృష్ణా, పెన్నా ప్రాంతీయ కమీటీ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా వీరమహిళల సమావేశం

**ఒంగోలు, (జనస్వరం)** : ఒంగోలులోని కాపు కళ్యాణ మండపంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ వీర మహిళ ఆత్మీయ సమావేశం కృష్ణ-పెన్నా వీర మహిళ ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ మాట్లాడుతూ మహిళలను గౌరవించే పార్టీ జనసేన పార్టీ, అందుకే ప్రత్యేకంగా పవన్ కళ్యాణ్ వీరమహిళ విభాగాన్ని స్థాపించారు. ఇప్పుడున్న ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నాశనం చేసింది. ఒక్క అవకాశం ఇవ్వండి అంటే ఇచ్చిన ఆంధ్ర ప్రజలు లబోదిబోమంటున్నారు. అలాంటి ఈ సమయంలో సమస్యల మీద వీర మహిళల పోరాట స్ఫూర్తి అద్వితీయమని అన్నారు. పార్టీని ప్రజల్లోకి మీరే రాబోవు రోజుల్లో బలంగా తీసుకొని వెళ్ళాలి. మీకు పార్టీ అండ దండగా ఉంటుంది. కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్క వీర మహిళకు తగిన గుర్తింపు పార్టీ ఇస్తుందని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో జనసేన పార్టీ జెండాను గ్రామ గ్రామాన వీర మహిళలు ఎగిరేలా చూడాలి. పవన్ కళ్యాణ్ ఆశయాలను నచ్చి ఆయన మీద అభిమానంతో పనిచేసే మీలాంటి వీర మహిళలు ఉండటం ఎంతో సంతోషదాయకం. మీరందరూ ఐక్యతతో ముందుకు వెళ్లి 2024 లో పవన్ కళ్యాణ్ ని ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రిగా చేయాలి అని మీకు ఎల్లవేళలా మేమందరం అండగా ఉంటామని రాష్ట్ర కార్యవర్గం తరపున తెలియజేస్తున్నామని అన్నారు. అలాగే కృష్ణ-పెన్నా వీర మహిళ ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రిగా చేయడమే మా వీర మహిళల ముఖ్య ఆశయం అని, జిల్లాలో షేక్ రియాజ్ సారధ్యంలో నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని, గెలుపే లక్ష్యంగా అందరం కలిసికట్టుగా ముందుకు వెళ్తామని, మహిళలకు భద్రత ఇవ్వలేని ఈ ప్రభుత్వాన్ని రానున్న రోజుల్లో బంగాళాఖాతంలో కలిపి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించడంలో మేము సైతం ఒక అడుగు వేస్తాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఇంచార్జ్ బెల్లంకొండ సాయి బాబా, దర్శి ఇంచార్జ్ బోటుకు రమేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి అరుణ రాయపాటి, కృష్ణ పెన్నా కమిటీ సభ్యులు రావి సౌజన్య, కోలా విజయలక్ష్మి , పార్వతి నాయుడు, మల్లెపూ విజయలక్ష్మి, ఒంగోలు నగర అధ్యక్షులు మలగా రమేష్, ఒంగోలు నగర ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు గోవింద్ కోమలి, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శులు ఆకుపాటి ఉష, తన్నీరు ఉష, 21వ డివిజన్ అధ్యక్షురాలు వాసుకి నాయుడు, సీనియర్ నాయకురాలు కోసూరి శిరీష, శివ పార్వతి,షేక్ ముంతాజ్, అన్నపూర్ణమ్మ, ఈదుపల్లి నాగేంద్రం, పిల్లి వైష్ణవి, వనజ బత్తుల, నాగేంద్రం, అయినా బత్తిన రాధిక, పోలిశెట్టి మాధురి, బడుగు శ్రీవిద్య, భాగ్యలక్ష్మి, గుండాల భారతి, ఇదరి చంద్రిక, రాయని నాగవర్ధిని, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల విజయం అంటే రాష్ట్రం గెలవడం – రాష్ట్రం గెలవడం అంటే జగన్ రెడ్డి ఓడటం



**– రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల కోసం ఈ ప్రభుత్వాన్ని దించాలి**

**– రాష్ట్ర అభివృద్ధి కోరుకునే ప్రతి ఒక్కరు అందుకు కలసి రావాలి**

**– వైసీపీ ప్రభుత్వాన్ని ఓడిస్తేనే రాష్ట్రానికి మంచి జరుగుతుంది**

**– ప్రజా విజయం కోసం జనసేన పార్టీ పోరాటం చేస్తుంది**

**– జగన్ రెడ్డి రాష్ట్ర ప్రజల్ని దారుణంగా మోసం చేశారు**

**– చిన్న చిన్న సమస్యలు కూడా ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉంటున్నాయి**

**– తెనాలిలో మీడియా సమావేశంలో జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్**

తెనాలి, (జనస్వరం) : రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజా విజయం కోసం ఈ ప్రభుత్వాన్ని దించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ప్రజల విజయం అంటే రాష్ట్రం గెలవడం... రాష్ట్రం గెలవడం అంటే జగన్ రెడ్డి ఓడడం అని ప్రజలు గెలవాలి. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఈ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రాకూడదన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఈ విషయాన్నే చెబుతూ ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని చెప్పారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరు జగన్ రెడ్డిని ఇంటికి పంపేందుకు కృషి చేయాలన్నారు. మార్పు రావాలి అంటే పవన్ కళ్యాణ్ చెప్పిన విధంగా ప్రజల గెలుపు కోసం ఆలోచించేవారు ఒకటి కావాలన్నారు. అంతా ఒక మాట మీద ముందుకు వెళ్లాలి అన్నారు. అందుకోసం వైసీపీ ప్రభుత్వం గెలవకూడదన్న ఆకాంక్ష కలిగిన ప్రతి ఒక్కరు కలసి రావాలని పిలుపునిచ్చారు. ఈ ప్రభుత్వాన్ని ఓడిస్తేనే రాష్ట్రానికి మంచి జరుగుతుందని, అలాంటి ప్రజావిజయం కోసం జనసేన పార్టీ పోరాటం చేస్తోందని తెలిపారు. ప్రజల విజయం కోరుకునే వారంతా జనసేన పార్టీతో కలసి వస్తారని చెప్పారు. ఆదివారం తెనాలిలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ‘‘ఈ ప్రభుత్వం పట్ల రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు విసుగెత్తిపోయి ఉన్నారు. జగన్ రెడ్డి ప్రజల్ని దారుణంగా మోసం చేశారు. ఇలాంటి ప్రభుత్వం మనుగడ సాగించరాదనే పవన్ కళ్యాణ్ ఒక మంచి స్ఫూర్తితో ముందుకు వచ్చారు. ఒక వ్యూహంతో కలసి కట్టుగా ముందుకు వెళ్తే జగన్ రెడ్డి గద్దె దిగక తప్పదు. పార్టీలపరంగా ఎవరికెన్ని సీట్లు వస్తాయనే అంశాన్ని పక్కన పెట్టి రాష్ట్రంలో అధికార మార్పు రావాలి అన్న ఆకాంక్షతో... ఈ ప్రభుత్వం పోవాలి అదే ప్రజా విజయంగా బావించి ముందుకు వెళ్లాలి.

**- కొడుకు ఏసి కొనుక్కుంటే తల్లి ఫించన్ కట్ చేశారు**

రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల నుంచి వస్తున్న సమాచారం ఆధారంగా, మాధ్యమాల్లో వస్తున్న సమాచారం మేరకు చూస్తే దారుణమైన పరిస్థితులు ఉన్నాయి. ఎక్కడా అభివృద్ధి కార్యక్రమాలు జరగడం లేదు. ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. చిన్న చిన్న సమస్యలు కూడా ఏళ్ల తరబడి పెండింగులో ఉండడం మా దృష్టికి వచ్చింది. ఈ రోజు తెనాలి నియోజకవర్గ పర్యటనలో ప్రజల నోట ప్రభుత్వ పనితీరు తెలుసుకుంటే బాద కలిగింది. పెద్ద పెద్ద పత్రిక ప్రకటనలు చేశారు. ఎక్కడ చూసినా బటన్ నొక్కి రూ. వేల కోట్లు వెళ్లిపోయాయని చెప్పడం. సంక్షేమ పథకాలు పెద్ద స్థాయిలో అమలు చేస్తున్నట్టు డబ్బా కొట్టడం చేస్తున్నారు. లబ్దిదారులకు మాత్రం చేరడం లేదు. ఇదంతా ప్రభుత్వ డొల్లతనం, నిజాయితీ లేని మాటలు. క్షత్ర స్థాయిలో చూస్తే ఫించన్ల కోసం ఎనిమిది నెలలుగా ఎదురు చూస్తున్న పరిస్థితి. గ్రామ స్థాయిలో చిన్న చిన్న కారణాలు చూపి చాలా మంది ఫించన్లు తీసివేశారు. కొడుకు ఏసీ కొనుక్కుంటే తల్లి వృద్ధాప్య ఫించన్ కట్ చేసేశారు. నియోజకవర్గ పర్యటనలో రెండు సందర్భాల్లో ఆ పరిస్థితులు ఎదురయ్యాయి. గ్రామాల్లో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. కనీసం మరమ్మతులు చేపట్టలేదు. జనసేన పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా డిజిటల్ క్యాంపెయిన్ నిర్వహించినప్పుడు ప్రజల నుంచి వచ్చిన అనూహ్య స్పందన చూసి ముఖ్యమంత్రి వెంటనే తూతూ మంత్రంగా సమీక్షలు నిర్వహించి వర్షాకాలం పూర్తవగానే రోడ్లకు మరమ్మతులు చేసేస్తామని ప్రకటనలు చేశారు. ఇప్పుడు మళ్లీ వర్షాకాలం వస్తోంది. ఒక్క రోడ్డు మీద కనీసం తట్ట మట్టి వేసిన దాఖలాలు లేవు.

**- ప్రజలు ప్రశ్నిస్తే సహనం కోల్పోతున్నారు**

ప్రజాప్రతినిధులు గడపగడపకు వచ్చినప్పుడు ప్రజలు ప్రశ్నిస్తే శాసనసభ్యులు సహనం కోల్పోయి మాట్లాడుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విదంగా ముందుగానే మనుషుల్ని పంపి ఎవరూ ప్రశ్నించడానికి వీల్లేదని బెదిరిస్తున్నారు. ఇక్కడ చూస్తే నందివెలుగు – పెదరావూరు ప్రధాన రహదారి ఎందుకు ఈ రోజుకీ పనులు ప్రారంభించలేకపోయారు. నాడు కేబినెట్ తీర్మానం చేసి నిధులు ఏర్పాటు చేస్తే గత ప్రభుత్వంలోనూ ఈ ప్రభుత్వం మూడేళ్ల పాలనలోనూ. ప్రారంభించలేకపోయారు.. తెనాలి చక్కటి ప్రాంతం. ఇప్పుడు అభివృద్ధిలో కుంటుపడిపోవడం బాధ కలిగించింది. మాట్లాడితే నిధులు లేవు ఏం అడగొద్దంటున్నారు.

**- మీ పత్రికా సమావేశాలు ఎవరికి ఉపయోగం?**

151 సీట్లు ఇచ్చి ప్రజలు అద్భుత విజయాన్ని కట్టబెడితే కనీసం మంచినీటి వసతి కల్పించలేకపోతున్నారు. కొలకలూరులో మంచినీటి ఇబ్బందులు ఉన్నాయని బాధ పడ్డారు. రూ. 96 కోట్లతో కృష్ణా నది నుంచి నీరు తెచ్చి గ్రామ గ్రామాన రక్షిత మంచినీరు ఏర్పాటు చేస్తే మీరు ఎందుకు వాటి మీద దృష్టి పెట్టలెకపోతున్నారు. ఎందుకు పత్రికా సమావేశాలకే పరిమితం అయ్యి కొంత మంది లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నారు. మీ మీడియా సమావేశాలు ఇక్కడ ప్రజలకు ఏ విదంగా ఉపయోగపడతాయి. మీరు అదికారంలోకి వచ్చి మూడేళ్ల పాలన పూర్తయ్యి నాలుగో సంవత్సరంలోకి అడుగుపెట్టారు. పక్క రాష్ట్రాల్లో చూస్తే కొత్త కొత్త పట్టణాలు వెలుస్తున్నాయి. రహదారులు వస్తున్నాయి. మనల్ని మనం ప్రశ్నించుకోవాలి. మార్కెట్ యార్డుల్లో చూస్తే ధాన్యం కొనుగోళ్లలో గోల్ మాళ్లు... ఎరువుల అమ్మకాల్లో గోల్ మాళ్లు.. ఈ విధమైన ధోరణి ఎందుకు ఉపయోగపడుతుంది.

**- అభివృద్ధి లేదు... సంక్షేమం లేదు...**

ఇంత మెజారిటీ ఇస్తే ఇంత దారుణంగా పాలన ఉంటుందని ఎవరూ ఊహించలేదు. ముఖ్యమంత్రి సొంత జిల్లా కడపలో 132 మంది కౌలు, రైతులు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితి. ఆయన్ని శాసనసభకు పంపిన పులివెందుల్లో 13 మంది ఆత్మహత్య చేసుకున్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని దిందాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదీ. రాష్ట్రాభివృద్ధి కోసం ప్రజల కోసం జనసేన పార్టీ కట్టుబడి ముందుకు వెళ్తుంది. తెనాలికి మంచి రోజులు రావాలి. ఇక్కడ అబివృద్ధి లేదు. సంక్షేమం లేదు. ఈ పద్దతి మార్చుకోవాలి... ప్రభుత్వ పనితీరు ప్రతి ఒక్కరినీ ఇబ్బంది పెట్టే విధంగా ఉంది. ప్రభుత్వం ప్రజల కోసం అన్న చందంగా ఎక్కడా లేదు. ఈ ప్రభుత్వాన్ని దించి తీరాలి’’ అన్నారు. ఈ మీడియా సమావేశంలో పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవికాంత్, జిల్లా ఉపాధ్యక్షులు ఇస్మాయిల్ బిగ్, అడపా మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

---

## మడకశిర నియోజకవర్గంలో 30మంది యువకులు జనసేన పార్టీలోకి చేరిక

**మడకశిర ( జనస్వరం )** : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా మడకశిర జనసేన అధ్యక్షుడు శివాజీ ఆధ్వర్యంలో జనసైనికుల సమక్షంలో పార్టీ కార్యకర్తల ప్రోద్బలంతో, అభిమానుల ప్రోత్సాహంతో ప్రజలందరి మధ్య భారీ ఘనంగా పర్యావరణ పరిరక్షణ దినోత్సవము జరిగింది. పర్యవరణ పరిరక్షణ అనేది జనసేన పార్టీలో ఒక సిద్ధాంతం, రేపటి వాతావరణం భావితరాలకు భవిష్యత్ ఇచ్చేది ప్రకృతి పరమైన బాధ్యతని నమ్మే సిద్ధాంతం పర్యావరణాన్ని పరిరక్షించి మరియు అభివృద్ధి చేయడం అని అన్నారు. ఈ సిద్ధాంతాన్ని పాటించే విధంగా ఈరోజు మొక్కలు నాటడం జరిగింది. కేక్ కట్ చేసి ఆనందాల ఉత్సవంతో సంబరాలు జరుపుకోవడం జరిగింది. తదనంతరం జనసేన పార్టీ కర్తవ్యం విధి నిర్వహణ బాధ్యతగా పంచాయతీ పరిధిలో అన్ని గ్రామాలలో ప్రజా సమస్యలపై విజృంభించి వీధులలో ఊరేగింపుగా రోడ్ల వెంబడి తిరుగుతూ, పాదయాత్రగా ప్రతి ఇంటింటికి చేరి ప్రజలతో మమేకమై చాలా రోజుల నుంచి ఇబ్బంది పడుతున్న రోడ్ల సమస్య గురించి, డ్రైనేజీ సమస్య, పేదరిక సమస్య ,నిరుద్యోగ సమస్య, ఆరోగ్య సమస్యల గురించి తెలుసుకుని వాటికి పరిష్కార మార్గానికి జనసేన పార్టీ అవకాశం చేస్తుందని అని తెలియజేసి గ్రామ ప్రజలందరికీ పర్యావరణ పరిరక్షణ గురించి వివరించడం జరిగింది. తదనంతరం శివాజీ మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రజల కొరకు, ప్రజల సమస్య పరిష్కారానికి పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ స్థాపించారని, పదవులు పొందడానికి, అధికార దాహానికి, ప్రజల సొమ్ము దోచుకోవడానికి



అవకాశం లేకుండా స్వచ్ఛంగా నిజాయితీగా ప్రజల సొమ్మును ప్రజల అభివృద్ధికి ఖర్చు పెట్టడానికి ప్రజా సంక్షేమానికి సమాజ అభివృద్ధికి దేశ పురోభివృద్ధికి కృషి చేయడానికి మా జనసేన పార్టీ దోహదం చేస్తుందని అన్నారు. అందుకే మా జనసేన పార్టీకి ఓటు వేసి వేయించి గెలిపిస్తే ప్రజా సమస్యల పరిష్కారానికి మీ వెంటే ఉంటామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐటీ విభాగం కోఆర్డినేటర్ T. ప్రసాద్, ఉపాధ్యక్షులు యశ్వంత్, ప్రధాన కార్యదర్శులు, విజయ్ కుమార్, శ్రీహరి, శ్రీనివాసులు రంగనాథ్, కార్యదర్శులు నాగభూషణం, పవన్ కళ్యాణ్, శశిప్రీతమ్, సంయుక్త కార్యదర్శులు పవన్ కుమార్, రాజు, రఘు, నరేష్, నాగార్జున, హ వై బిహళ్ళి పంచాయతీ జనసైనికులు పాల్గొన్నారు.

## వికలాంగుల హక్కుల కోసం పోరాడుతూ అండగా నిలుస్తున్న రాయపాటి అరుణ

ఒంగోలు, (జనస్వరం) : ప్రభుత్వం వికలాంగులకి చేసిన అన్యాయాన్ని ప్రశ్నిస్తూ వారికీ రావలసిన హక్కుల కోసం పోరాటం చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగుల పోరాట సమితి, MRPS ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్ వద్ద వికలాంగులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి జనసేన పార్టీ తరుపున మద్దత్తు తెలుపుతూ ఒంగోలు నుండి బయలుదేరుతున్న వికలాంగులకి తన సొంత నిధులతో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ బస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అరుణ భర్త చిరంజీవి, రెండో డివిజన్ జనసేన sc యూత్, MRPS నాయకులు ఆనంద్ మాదిగ, వికలాంగుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# విషవాయువులు లీక్ అవ్వడంతో పీల్చి అస్వస్థతకు లోనైన వారిని పరామర్శించిన జనసేన నాయకులు

**అనకాపల్లి ( జనస్వరం ) :** అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలంలోని పారిశ్రామిక సెజ్ లోని సీడ్స్ కంపెనీలో విషవాయువులు లీక్ అవ్వడంతో పరిశ్రమలో 500మందికి పైగా ఆ విషవాయువులు పీల్చి అస్వస్థతకు లోనైనారు. అనకాపల్లిలో చికిత్స పొందుతున్న మహిళా ఉద్యోగులను జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి యలమంచిలి నియోజకవర్గ ఇంఛార్జ్ సుందరపు విజయ్ కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కంపెనీల్లో కనీసం ప్రమాణాలు పాటించకుండా ఉద్యోగుల ప్రాణాలతో ఆటలాడుకుంటోంది అన్నారు. అస్వస్థతకు గురైన వారికి మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్ టి ఆర్ ఆసుపత్రి శ్రావణ్ కుమార్ గారితో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని చెప్పారు. సెజ్ పరిధిలో వేలల్లో కార్మికులు పనిచేస్తుంటే కనీసం అక్కడ ఇ ఎస్ ఐ 100 పడకల ఆసుపత్రి ప్రభుత్వం ఏర్పాటు చేయవలసి ఉన్నప్పటికి అదేవిధంగా ఉద్యోగుల నుండి కోట్ల రూపాయలు ప్రతి నెల వసూలు చేస్తూ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఈరోజు ఉద్యోగులంతా చాలా ఇబ్బందులు పడుతున్నారు .కొసమెరుపు ఏమిటంటే వాస్తవంగా ఏ



కంపెనీలో గ్యాస్ లీక్ అయ్యిందో ప్రభుత్వం చెప్పకుండా వైద్యం చేస్తున్నారు. దీని కారణంగా డాక్టర్లుకు ఎలా వైద్యం చేయాలో అర్థం కావడం లేదు. ఈ కార్యక్రమంలో జనసేన చోడవరం ఇంఛార్జ్ పి యస్ ఎన్ రాజు, వీరమహిళ మోటూరు శ్రీవేణి, కుర్రు సరోజిని, కరెడ్ల ప్రకాష్, పప్పల రమణ అగ్గాల భాస్కర్ రావు, కంఠంరెడ్డి రవి, పెదపాటి శివాజీ కృష్ణ పాల్గొన్నారు.

# ఎచ్చెర్ల నియోజకవర్గంలో మార్పు మెదలైంది

**ఎచ్చెర్ల ( జనస్వరం ) :** శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గ నాయకురాలు శ్రీమతి కాంతిశ్రీ గారి మరియు రాష్ట్ర కార్య నిర్వహణ జాయింట్ కోఆర్డినేటర్ డా విశ్వక్షేన్ గారి ఆధ్వర్యంలో సుభద్రాపురం నుండి వీరమహిళలు, జనసైనికులు ర్యాలీగా కవాతు చేసుకొని లావేరు మండలం వెంకటాపురం జంక్షన్ లో బహిరంగ సభ నిర్వహించారు. ఈ వేదిక లో మండల నాయకులు, జనసేన శ్రేణులు పాల్గొన్నారు. జనసేన నాయకులు మాట్లాడుతూ రాజకీయం డబ్బుతో ముడిపడిన వ్యవస్థ అని రాజకీయలవైపు కన్నెత్తి చూడలంటేనే భయపడేవారిని సైతం ఎంతో మంది యువకులకు అవకాశం కల్పించిన పార్టీ జనసేన అని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యువతలో ప్రశ్నించేతత్వం రావాలని అప్పుడే అవినీతి జరగకుండా పారదర్శకంగా అభివృద్ధి పనులు సక్రమంగా జరుగుతాయని తెలిపారు. నేటి వ్యవస్థ మార్పుకోసం జరుగుతున్న



ఉద్యమాల్లో యువతరమే సింహభాగంగా సాగుతుందని భావి భారత నిర్మాణం యువత చేతుల్లోనే ఉందని గుర్తుచేశారు. దేశానికి యువత ప్రధాన సంపద బలమైన ఆయుధం లాంటి వారిని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అని అన్నారు.

## మదనపల్లి శుద్ధి నీటి నిర్మాణ అనుబంధంగా ఉన్న పనులు పూర్తి అయ్యేదెపుడు ???

**మదనపల్లి ( జనస్వరం ) :** చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత పత్రికా ముఖంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జలాశయాలు నిర్మించి తాగేందుకు సిద్ది నీటిని అందజేస్తారని మదనపల్లి పట్టణ ప్రజలు మొదట్లో సంతోషించారు. వారి కోరిక సాకారం అయ్యేవిధంగా హడావిడిగా పనులు వేగవంతం చేసి సింహభాగం పనులు పూర్తి చేసినప్పటికీ చిన్న చిన్న పనులు పూర్తి చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. నీటి యూనిట్లో నిర్మాణ పనులు పూర్తి అయినప్పటికీ దీనికి అనుసంధానంగా ఉన్న పనులు పూర్తయితేనే శుద్ది నీటిని ప్రజలకు సరఫరా చేయడానికి అవకాశం ఉంటుంది. అయితే ఈ పనులు పూర్తి చేయడంలో జాప్యం జరుగుతుంది. దీనివల్ల ప్రజలు ప్రైవేట్ నీటి వ్యాపారుల వద్ద నుండి శుద్ది నీటిని కొనుగోలు చేయాల్సి వస్తోంది. పట్టణ ప్రజల దాహార్తిని తీర్చడానికి 2004 సంవత్సరం ఫిబ్రవరి



28వ తేదీన అప్పటి రాష్ట్ర మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి 1074.50 లక్షల అంచనా వ్యయంతో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు నిర్మాణం చేపట్టడానికి శిలాఫలకం వేశారు. 2005లో పురపాలక సాధారణ ఎన్నికల్లో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్రెడ్డి పట్టణ ప్రజల దాహార్తిని తీర్చడానికి రెండు ససమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల నిర్మాణానికి అనుమతి ఇచ్చారు ట్యాంకుల నిర్మాణం, భూసేకరణ, పైపులైన్లు నిర్మాణం తదితర వాటికి 138 వ్యయంతో ప్రభుత్వం నిర్మాణానికి అనుమతి మంజూరు చేసింది. ప్రజారోగ్య శాఖ ఆధ్వర్యంలో 55 కోట్లు ఖర్చుపెట్టి పైప్ లైన్ల నిర్మాణం పనులు పూర్తి చేశారు. అయితే వేసవి జలాశయాల నిర్మాణం పనులు అసంపూర్తిగా ఉన్నాయి. జలాశయాల పనులు ప్రజారోగ్య శాఖ ఆధ్వర్యంలో జరగాల్సి ఉండగా హెచ్ ఎన్ఎస్ ఎస్ అధికారులు చేపట్టారు. కనుక ప్రజారోగ్య శాఖ వారు వెంటనే వేసవి జలాశయం పెండింగ్ పనులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలి. ఇన్టేక్ వెల్ నిర్మాణ పనులతోపాటు జలాశయంలో మూరవ పనులు కొన్ని పెండింగ్ ఉన్నాయి. పురపాలక సంఘం నీటి శుద్ధి కేంద్రాల ద్వారా తాగునీరు ను అందజేస్తే పేద ప్రజలు సుద్ది నీటిని కొనుగోలు చేసే అవసరం ఉండదు. ప్రభుత్వానికి నివేదిక పంపి త్వరితగతిన పూర్తి చేయించి వినియోగంలోకి తీసుకొని రావాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# వేగ నిరోధకాలు ఏర్పాటు చేయాలని జనసేన ఆధ్వర్యంలో నిరసన



**అనకాపల్లి ( జనస్వరం ) :** మడుతూరు జంక్షన్ నందు యలమంచిలి గాజువాక రోడ్డు లో వేగ నిరోధకాలు లేకపోవడంతో చాలా ఇబ్బందిగా ఉంది. ప్రతిరోజు ఈ రోడ్డులో కంపెనీలకు సంబంధించి మూడు షిఫ్ట్ లలో కొన్ని వందల బస్సులు మరియు కంపెనీలకు సంబంధించి అనేక లోడులతో పెద్ద పెద్ద లారీలు వెళ్ళుతున్నాయి. గతంలో ఇదే రోడ్డులో జరిగిన ప్రమాదాల్లో సంఘటన స్థలాల్లోనే కొంతమంది మరణించారు. కావున మీరు తక్షణమే ఈ ప్రాంతంలో వేగ నిరోధకాలు ఏర్పాటు చేయవలసినదిగా జనసేన పార్టీ వీర మహిళ మోటూరు శ్రీవేణి ఆధ్వర్యంలో మడుతూరు జనసైనికులు నిరసన తెలిపి తదనాంతరం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అచ్యుతాపురం ఉపేంద్ర గార్కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు నీరుకొండ సంతోష్, పారిపల్లి చంటి, బలిరెడ్డి పూర్ణ, గంధం నానాజీ, మరిశా నాని, శనివాడ నాగు, బొర్రా బాబురావు, మాసారపు చింతల నాయుడు పాల్గొన్నారు.

# పాలకొండలో భారీ బహిరంగ సభ ఏర్పాటు



**పాలకొండ ( జనస్వరం ) :** పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం నాయకులు గర్భాన సత్తిబాబు ఆధ్వర్యంలో రాజపేట నుండి వీరమహిళలు, జనసైనికులు ర్యాలీగా కవాతు చేసుకొని బాసూరు చేరుకుని జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి, రాష్ట్ర కార్యదర్శి శివ దత్త, ప్రచార కార్యదర్శి పాలూరు బాబు, (MPTC) అంపిలి విక్రమ్, ఎచ్చెర్ల నియోజకవర్గ నాయకులు భూపతి అర్జున్, రాజాం నియోజకవర్గం నాయకులు ఎన్ని రాజు, UP రాజు, ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ పైలా లక్ష్మి, గాజువాక వీర మహిళల శాలిని చందక, పాలకొండ మండల నాయకులు గోర్లి.మన్మధ రావు, జామి అనిల్, కిమిడి సురేష్, అలజింగి రాంబాబు, గౌరీ, అల్లు సాయి తదితర జనసైనికులు పాలకొండ నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.

# నిరుపేద పెళ్లి కూమార్తెకు సహాయం



**పాయకరావుపేట ( జనస్వరం ) :** పాయకరావుపేట పోలీస్ స్టేషన్ పనిమనిషిగా చేస్తున్న మహిళా నిరుపేద కుటుంబం అవ్వడంతో, ఆమె కూమార్తె పెళ్లికి నక్కపల్లి సిఐ మరియు పాయకరావుపేట ఎస్ ఐ, వారి సిబ్బంది అందరూ కలిసి పెళ్లికి సారె సమకూర్చారు. ఇంతటి మంచి కార్యక్రమంలో తనవంతుగా జనసేన సీనియర్ నాయకులు గెడ్డం బుజ్జి సాయం చేశారు. దీనిని జనసేన యువ నాయకులు గెడ్డం చైతన్య, సిఐ మరియు ఎస్ ఐ సమక్షంలో అందజేశారు.

## టిడ్కో ఇళ్ళ లబ్ధిదారులు బాధితులుగా మారారు : కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు ( జనస్వరం )** : నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 23వ రోజు 4వ డివిజన్ మైపాడు రోడ్డు సెంటర్, మారుతీ నగర్ 1వ వీధి ప్రాంతంలో జరిగింది. ఈ ప్రాంతంలోని ప్రతి ఇంటికి వెళ్ళి ప్రతి కుటుంబాన్ని పలుకరించిన కేతంరెడ్డి వినోద్ రెడ్డి ప్రజల సమస్యలను విని పరిష్కారం దిశగా పోరాడుతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పేదలకు ఇళ్ళు, ఇళ్ళ స్థలాల విషయంలో మూడేళ్ళుగా మోసం చేస్తూ వస్తోందని ఆరోపించారు. నెల్లూరు సిటీ పరిధిలో పేదలకు ఇచ్చామని చెప్తున్న 6 అంకణాల స్థలాల్లో ఒక్కటంటే ఒక్కటైనా గృహాన్ని పూర్తిచేశారా, పూర్తి చేసుంటే ఇదిగో చేసాము అని చెప్పుకునే దమ్ము నెల్లూరు సిటీలో ఏ ఒక్క వైసీపీ నాయకుడికైనా ఉందా అని దుయ్యబట్టారు. ఉగాది పోతే క్రిస్మస్, క్రిస్మస్ పోతే రంజాన్, రంజాన్ పోతే సంక్రాంతి, ఇలా తేదీలు మార్చుకుంటూ పత్రికల్లో ప్రభుత్వం నిలువెత్తు ప్రకటనలు ఇచ్చుకోవడం తప్పించి పేదలకు ఇళ్ల స్థలాల విషయంలో ఒనగూరిన ప్రయోజనం ఏమీ లేదని ఎద్దేవా చేసారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మాణమైన టిడ్కో ఇళ్ళ విషయంలో అయితే ఈ ప్రభుత్వ తీరు దారుణంగా ఉందని అన్నారు. 500 రూపాయలు కట్టి సింగిల్ బెడ్ రూమ్ ఇళ్ళ లబ్ధిదారులకు బ్యాంక్ లోన్ కట్టాల్సిన అవసరం లేదని తాము పూర్తి ఉచితంగా ఇస్తున్నాం అని ప్రకటించుకుని ఇప్పటికి కూడా అనేకమందికి ఆ ఇళ్ళను అప్పగించలేదని కేతంరెడ్డి మండిపడ్డారు. ఇక ఐదేళ్ల క్రితం గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ టిడ్కో ఇళ్ళ కోసం 1 లక్ష రూపాయలు కట్టిన లబ్ధిదారుల బాధలు వర్ణనాతీతం అని అన్నారు. ఐదేళ్ళ క్రితం 3 రూపాయలు, 4 రూపాయల వడ్డీకి తెచ్చి లక్ష కట్టిన లబ్ధిదారులు నెలకు 3 వేల నుండి 4 వేలు వడ్డీ కడుతున్నారని, దీనికి తోడు ప్రభుత్వం ఇళ్ళు ఇవ్వకుండానే బ్యాంక్ లో లోన్ నడుస్తోందని, ఒక్కో లబ్ధిదారుడు నెలకు 3600 రూపాయల లోన్ కడుతున్నారని, కట్టక పోతే బ్యాంక్ అధికారుల వేధింపులు మొదలయ్యాయని అన్నారు. లోన్ కట్టని వారి సిబిల్ స్కోర్ కూడా దెబ్బతిని వారికి మరే ఇతర లోన్లు కూడా రావట్లేదని ప్రజలు ఆవేదన చెందారని కేతంరెడ్డి వివరించారు. ఒక ప్రక్క ప్రభుత్వం టిడ్కో ఇల్లు ఇవ్వక అద్దె ఇళ్ళల్లో 5వేలు నుండి 6వేల రూపాయలు అద్దెలు, ఇంకో ప్రక్క అప్పు తెచ్చిన కట్టిన 1 లక్ష రూపాయలకు నెలకు 3 వేల నుండి 4 వేల రూపాయల వడ్డీ, మరో ప్రక్క బ్యాంకు లోన్ 3600 రూపాయలు, ఇలా ఒక్కో లబ్ధిదారుడు నెలకు 10 వేల నుండి 12 వేల రూపాయల వరకు భారాన్ని మోస్తున్నారని, టిడ్కో గృహాల లబ్ధిదారుల్ని ఈ వైసీపీ ప్రభుత్వం బాధితులుగా మార్చేసిందని కేతంరెడ్డి వినోద్ రెడ్డి దుయ్యబట్టారు. రానున్నది తమ జనసేన పార్టీ ప్రభుత్వమే అని, పవన్ కళ్యాణ్ గారు ముఖ్యమంత్రి అవుతున్నారని, ఆ రోజున నెల్లూరు సిటీలో ఏ ఒక్క లబ్ధిదారునికి కూడా నష్టం లేకుండా చక్కటి గృహాలు కట్టిస్తామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి ప్రజలకు హామీ ఇస్తూ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షానికి దెబ్బతిన్న ఇళ్లను తక్షణమే నిర్మించాలి




**గొల్లప్రోలు, (జనస్వరం)** : కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో అకాలంగా కురిసిన వానకు గ్రామంలో 35 గృహాలు పైకప్పు కూలిపోవడంతో బాధితులకు నివాసాలు లేక రోడ్డునపడ్డారు. స్థానిక జనసైనికులు ద్వారా విషయం తెలుసుకుని జనసేన పార్టీ పిఠాపురంనియోజకవర్గ ఇన్ చార్జ్ మాకినీడి శేషుకుమారి గ్రామానికి చేరుకుని కూలిన ఇళ్లను సందర్శించి బాధితులను పరామర్శించారు. బాధితులకు మనోధైర్యాన్ని నింపారు. ఈ సంఘటన ఉద్దేశించి మీడియాతో మాట్లాడారు. దుర్గాడ గ్రామంలో ఇండ్లు కోల్పోయిన ప్రతీఒక్కరిని ప్రభుత్వం ఆదుకోవాలని, వర్షం వలన కూలిపోయిన ఈ ఇండ్లను తక్షణమే నిర్మించి ఇవ్వాలి. సామాన్లు పాడై దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్న బాధితులకు ఆర్థిక సహాయం అందించాలి. అధికారులు వచ్చి వెళ్ళడంకాక వారి సహాసహకారాలు వెంటనే అందేలా చూడాలని అధికారులను కోరారు. అదేవిధంగా శాసనసభ్యులు పెండెం దొరబాబు, పార్లమెంట్ సభ్యులు వంగాగీత గ్రామ పర్యాటన చేసి బాధితులకు అండగా నిలిచి వారికి లబ్ది చేకూర్చాలని జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేసారు. అలాగే గ్రామంలో జనసైనికులు ఇలాంటి సంఘటనపై స్పీడుగా స్పదించి ఇలాంటి కార్యక్రమంలో పాలుపంచుకుంటున్న ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసారు. వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీ అధికారంలోకి వస్తే పవన్ కళ్యాణ్ ప్రతీ పేదవాడి కల నెరవేరుస్తారని ఆ దిశగా పనిచేయాలని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గంగ, గొల్లపల్లి దొరబాబు, కాపరపు వెంకటరమణ, మొగలి శ్రీనివాస్, శేఖ సురేష్, వాట్టూరి శ్రీను, గొల్లపల్లి శ్రీను, బండి అప్పారావు, ఉమ్మిడి శివ, గొల్లపల్లి గంగాధర్, పెనుగొండ వెంకటేశ్వరావు, కరినేది కృసరాజు, గొల్లపల్లి శ్రీనివాస్, వెలుగుల లక్ష్మణ్, పెనుగొండ సోమేశ్వరావు, పుణ్యవంతులు మూర్తి, కసిరెడ్డి నాగేశ్వరరావు, మేళం బాబి, పబ్బినీడి దుర్గాప్రసాద్ జనసైనికులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలు జనసేన పార్టీ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు




**ఒంగోలు ( జనస్వరం )** : పెర్నమిట్ట లోని శాంతి నగర్ లో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ సీనియర్ నాయకులు కందుకూరి బాబు గారి ఆధ్వర్యంలో 41, 42 వ డివిజన్ అధ్యక్షులు పెర్నమిట్ట శ్రీనివాస్, చల్ల శ్రీనివాస్ అధ్యక్షతన వాలీబాల్ పోటీల ఫైనల్స్ ఘనంగా జరిగాయి.. ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ కి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయ్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ సీనియర్ నాయకులు కందుకూరి బాబు, రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, మరియు ఒంగోలు నగర జనసేన పార్టీ అధ్యక్షులు మలగా రమేష్, చీమకుర్తి పట్టణ అధ్యక్షులు బండి ప్రసాద్, మరియు ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, ముత్యాల కళ్యాణ్, రాయని రమేష్, ఒంగోలు నగర ప్రధాన కార్యదర్శులు కందుకూరి వాసు, పల్ల ప్రమీల, ఒంగోలు నగర కార్యదర్శులు ఇంకొల్లు శ్రీమన్నారాయణ, కోమలి, ఒంగోలు నగర సంయుక్త కార్యదర్శి ఉషారాణి మరియు స్థానిక సామాజిక వేత్త మేడికొండ జార్జ్ గారు తదితరులు పాల్గొన్నారు.

## రొద్దంలో జనసైనికుల ఆత్మీయ సమావేశం



**రొద్దం ( జనస్వరం )** : రొద్దం మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు యూ. గంగాధర గారి అధ్యక్షతన రొద్దం మండల జనసైనికుల ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రొద్దం మండలంలోని అన్ని పంచాయితీల గ్రామాల జనసైనికులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలో జనసేన పార్టీ బలోపేతం గురించి చర్చించడం జరిగింది. జనసైనికులు మండల నాయకుల అందరి సలహాలు సూచనలు తీసుకొని రాష్ట్రంలో రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఏ విధంగా జనసేన పార్టీ నీ ముందుకు తీసుకువెళ్ళాలి మరియు మండలంలో పల్లెలో ఏమి సమస్యలు ఉన్నాయో ఆ సమస్యలను ఏ విధంగా పరిష్కరించాలో చర్చించడం జరిగింది. అ తర్వాత రొద్దం నుంచి నేరుగా కొగిర గ్రామంవరకు భారీ ర్యాలీ నిర్వహించి తర్వాత అదే గ్రామంలోని వీధుల్లో పాదయాత్ర చేయడం అలాగే జనసేన నినాదాలతో గ్రామం మొత్తం హోరేత్తించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, తదతరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీని చూసి వణుకుతున్న వైసీపీ

### - చిత్తూరు జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య



**చిత్తూరు ( జనస్వరం )** : రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో జనసేన పార్టీపై పెరుగుతున్న ఆదరణ చూసి వైసీపీ నేతలు వణికిపోతున్నారని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య వ్యాఖ్యానించారు. ఇటీవల జనసేన పార్టీ కార్యకర్తల కోరిక మేరకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా పార్టీఅధినేత పవన్ కళ్యాణ్ గారిని చూసి వైసీపీ భయపడుతున్నదని ఆయన అన్నారు. వైసీపీ బడా నేతలు జనసేన పార్టీకి భయపడుతూ అర్ధరహిత వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. జనసేన పార్టీ ఎలా పోటీ చేయాలి, ఎవరితో పోటీ చేయాలి, ప్రభుత్వాన్ని ఎవరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలనేది కూడా వైసీపీ నేతలు సెలవిస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు పెరిగిపోయాయని వాటిని చీలకుండా సమీకృతం చేయాలని చూస్తున్న జనసేన అధినేతను చూసి జడుచుకుంటున్నారని ఆయన అన్నారు. ఓడిపోతామన్న భయంతో కుల, మత, ప్రాంత వైవిధ్యాలను ప్రజల్లో వైసీపీ వారు రెచ్చగొడుతున్నారని పోర్కొన్నారు. మూడేళ్ల పాలన అస్తవ్యస్తంగా శాంతిభద్రతలకు విఘాతంగా తయారైందని విమర్శించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ తాను మంచి పాలన అందిస్తున్నానంటూ మంత్రులు, ఎమ్మెల్యేలు క్రింది స్థాయి నాయకులను గడప గడపకు పంపి ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను వారి ఖాతాల్లో వెయ్యాలని చూస్తున్నారని విమర్శించారు.

## సప్లమెంటరీ ఫీజు రద్దు చేయాలి, ఆ భారం ప్రభుత్వమే మోయాలి

**చిత్తూరు ( జనస్వరం )** : పదవ తరగతి లో ఫెయిల్ అయిన విద్యార్థుల నుంచి ఫీజు వసూలు చేయకుండా ఉచితంగా సప్లమెంటరీ ఫీజు లేకుండా పరీక్షలు నిర్వహించాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి Dr యుగంధర్ పొన్న డిమాండ్ చేశారు. ఆ భారం కూడా ప్రభుత్వమే మోయాలని ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే 32% మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు అన్నారు. టీచర్లను బోధనేతర పనులకు ఉపయోగించడం, పేపర్ లో లీక్ కావడం విద్యార్థులపై ప్రభావం చూపాయి అన్నారు. 71 స్కూల్ లలో ఒక్కరు కూడా పాస్ కాలేదని, అందులో 22 ప్రభుత్వ స్కూల్స్ ఉండటం సిగ్గుచేటని అన్నారు. భవిష్యత్ మార్గదర్శకులైన ఉపాధ్యాయులకు సరియైన గౌరవం, సరియైన ప్రోత్సాహం అందించాలని, వారిని వైన్ షాప్ ల వద్ద కాపలాదారులుగా పెడితే రిసల్ట్ ఇలాగే ఉంటుందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ఉపాధ్యాయులు కి ఇవ్వవలసిన ప్రాధాన్యత, ప్రాధాన్యత పనులు వారికిచ్చి సముచిత స్థానం కల్పించవలసిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శోభన్ బాబు, ఉపాధ్యక్షులు లోకేష్, శ్యాం ప్రసాద్, ప్రధాన కార్యదర్శులు గణేష్, నరసింహ, సోము కార్యదర్శి గురుమూర్తి, నియోజకవర్గ సమన్వయకర్త ప్రకాష్, జనసైనికులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థినిపై నిందితుడు పలుమార్లు అత్యాచారం చేసిన ఘటనపై నిరసన వ్యక్తం



**కాకినాడ ( జనస్వరం )** : కాకినాడ సిటీలో ఇటీవల ఒక అభం శుభం తెలియని పాఠశాల విద్యార్థినిపై నిందితుడు పలుమార్లు అత్యాచారం జరిపి గర్భవతిని చేయడంపై, కాకినాడ సిటీ జనసేనపార్టీ తీవ్రంగా నిరసనను తెలియచేస్తోంది. అసలు ఇటీవల బాలికలపై, మహిళలపై రాష్ట్రంలో జరుగుతున్న హత్యాచారాలు అంతేలేకుండా పోతున్నాయి. నేరగాళ్ళకు ప్రభుత్వమన్నా, పోలీసు వ్యవస్థ అన్నా కనీసం భయంలేకుండా పోతోందని ఈ సంఘటనలు నిరూపిస్తున్నాయని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వైస్ ప్రెసిడెంట్ సుంకర కృష్ణవేణి అన్నారు. ఈ విషయమై విచారించడానికి కాకినాడ సిటికి వచ్చిన రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలికి మా తీవ్ర నిరసనని తెలియచేసాము. ఈ విషయంపై తక్షణమే చర్యలు తీసుకునేలా ఉపక్రమించమని తెలియచేస్తూ వినతిపత్రం అందచేయడం జరిగిందన్నారు. న్యాయం జరగని పక్షంలో జనసేన పార్టీ తరపున ఆందోళనలను తీవ్రం చేస్తామని స్పష్టం చేసాము. దిశ యాప్ అని ఊదరగొట్టిన అధికార వ్యవస్థ మరి దాని ప్రయోజనాలు మహిళలకు తెలియచేయడంలో విఫలమైందా లేక అది కేవలం కన్నీళ్ళు తుడిచే ప్రయత్నమా అని ప్రశ్నిస్తున్నాము. ప్రకాశం జిల్లాలో నిందితుడికి ఉరి శిక్ష వేయించాము అని చెపుతున్న మీరు తక్షణమే ఇక్కడ ఇలాంటి దారుణం వడిగట్టిన దుర్మార్గుడిని ఉరి శిక్ష వేసి శిక్షించి ప్రభుత్వం మహిళలను రక్షించుతుందని నిరూపించుకోండి. బాధితురాలికి న్యాయం జరిగేవరకు ఆసరాగా చదువుకునేలా ఏర్పాటు చేసి, అనంతరం ఉద్యోగం ఇచ్చేలా గవర్నమెంట్ అధికారికంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాము. అంతే కాకుండా తక్షణమే న్యాయ పరిహారం అందచేయాలని ఇందులో ఏమాత్రం ప్రభుత్వం విఫలమైనా లేక నిర్లక్షం వహించినా జనసేన పార్టీ పోరాటం చేసి బాధితురాలికి న్యాయం జరిగేవరకు విశ్రమించదని మీకు తెలియచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కాకినాడ సిటి వీరమహిళలు భవాని, మాలతి, మరియా, శిరీష, లీల, ఓలేటి భారతి మరియు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాసిరెడ్డి శివ, జిల్లా కార్యదర్శి అట్ల సత్యన్నారాయణ, మనోహర్లాల్ గుప్తా, శ్రీమన్నారాయణ, దుర్గా, ఆకుల శ్రీనివాస్, గౌతం, నాని, కోటేశ్వరావ్, రామారావ్, వీరబాబు, సుంకర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం అంటూ వచ్చిన వైసీపీ నాయకులు 3డి ( దోపిడీ, దౌర్జన్యం, దగా ) చూపిస్తున్నారు



నెల్లూరు ( జనస్వరం ) : జనసేన కార్యకర్త రమణ పిలుపుమేరకు డివిజన్ కు విచ్చేసిన జనసేన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ గారికి స్థానికులు సమస్యలను వివరించారు. సమస్యలను నెల్లూరు మున్సిపల్ కమిషనర్ గారి దృష్టికి తీసుకెళ్తామని స్థానిక నాయకుడు రమణ గారి ఆధ్వర్యంలో మీరు అందరూ ముందుకు వస్తే కమిషనర్ గారిని కలిసి స్థానిక సమస్యల గురించి వివరించి వాటి పరిష్కారానికి జనసేన పార్టీ తరపున పోరాడుతామని తెలియజేశారు. కార్పొరేషన్ లిమిటెడ్లో ఉన్నప్పటికీ రోడ్లు అధ్వానంగా ఉన్నాయని వర్షం పడితే రోడ్లు పోతున్నాయని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక రోడ్లపై డ్రైనేజ్ వాటర్ వదిలేయడం వల్ల పరిసరాలను పట్టించుకునే నాధుడే లేడని అన్నారు. ఇంటింటా తిరిగి ఓట్లు వేయించుకున్న నాయకులు సమస్యల కార్పొరేషన్ పరిధిలో ఉన్నా తమ సమస్యలను గురించి పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. తమ ప్రాంతాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని తెలిపారు. ఒక్క అవకాశం అంటూ వచ్చిన వైసీపీ నాయకులు 3డి ( దోపిడీ, దౌర్జన్యం, దగా ) చూపిస్తున్నారు.

## ఆత్మకూరు జనసేన నాయకుల ఆత్మీయ భేటీ




నెల్లూరు ( జనస్వరం ) : జనసేన వీర మహిళ నాగరత్నం యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు శ్రీపతి రాము తో కలిసి ఆ పార్టీ నాయకులు శ్రీనివాస్ భరత్, వంశీ యాదవ్, కానగల శ్రీనివాస్, సునీల్ యాదవ్, వీర మహిళ కె జయంతి, రవి ఉదయగిరి తదితరులు సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడం గురించి, చేయవలసిన కార్యక్రమాలు గురించి చర్చించు కోవడం జరిగింది.

## విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిన జగన్ ప్రభుత్వం



**పెడన, (జనస్వరం)** : విద్యా వ్యవస్థను సమూలంగా మార్పు చేస్తున్నాం, ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెడుతున్నమంటూ ఆర్భాటం చేసిన, పదో తరగతి పరీక్ష ఫలితాలు చూసినప్పుడు కేవలం ప్రసార ఆర్భాటాలకు తప్ప క్షేత్రస్థాయిలో విద్యా వ్యవస్థను పూర్తిగా విస్మరించారని స్పష్టమవుతుందని బాబు అన్నారు. రెండు లక్షల పైబలుకు విద్యార్థులు పదో తరగతిలో ఫెయిల్ అవటాన్ని ప్రభుత్వ వైఫల్యంగా చెప్పవచ్చు. గతంలో ఎన్నడూ ఇలాంటి ఫలితాలు రాలేదు. సజ్జల రామకృష్ణారెడ్డి ఆంగ్ల మాధ్యమం ప్రవేశ పెట్టడం వలన ఎక్కువ మంది ఉత్తీర్ణులు కాలేదని ఇప్పుడు చెప్పడం సజ్జల అజ్ఞానానికి నిదర్శనమని అన్నారు. గతంలో ఇదే విషయాన్ని పవన్ కళ్యాణ్ ఆంగ్ల మాధ్యమంపై చర్చిద్దామని, ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని చెప్పినప్పుడు, వైసిపి మంత్రులు, ఎమ్మెల్యేలు తప్పుబట్టారు. పేద విద్యార్థులకు ఇంగ్లీష్ విద్యను దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారని అసత్య ఆరోపణలు చేశారు. ముఖ్యంగా ఫలితాలు దారుణంగా రావడానికి వైసిపి అధికారం చేపట్టిన తరువాత విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. ఉపాధ్యాయులకు బోధనేతర పనులకు ఉపయోగించడం ఫలితాలు అధ్వానంగా వచ్చాయి. నాడు నేడు పనులు ఉపాధ్యాయులకు పని భారాన్ని పెంచాయి. మధ్యాహ్నం భోజన పథకంలో చిక్కిలు, కోడిగుడ్లు లెక్క పెట్టడం కూడా ఉపాధ్యాయులకు అప్పగించడం ప్రస్తుత ఫలితాలకు ఒక కారణం. అంతేకాకుండా ఉపాధ్యాయులు ప్రతిరోజు ఆన్లైన్ ద్వారా రిపోర్ట్ పంపాలని నిబంధనలు ఉండటంవల్ల మీరు బోధనపై ఎక్కువ దృష్టి పెట్టలేకపోతున్నారు. 90% హై స్కూల్ లో బోధనేతర సిబ్బంది లేరు. ఉపాధ్యాయుల కూడా కొరత ఉంది. MEOల కొరత ఎక్కువగా ఉంది. ఒక్కొక్క ఎంఈఓ మూడు, నాలుగు మండలాలు మానిటరింగ్ చేయటం వలన సమన్వయం లోపిస్తుంది. తాను ముఖ్యమంత్రి అయితే ప్రతి సంవత్సరము డీఎస్సీ ద్వారా 50 వేల మంది ఉపాధ్యాయులు భర్తీ చేస్తానని ఇచ్చిన హామీని వైసిపి ప్రభుత్వ గాలికొదిలేసింది. 71 ప్రభుత్వ పాఠశాలలో ఒక్కరు కూడా ఉత్తీర్ణత కాకపోవడం ప్రభుత్వ వైఫల్యాన్ని అద్దం పడుతుంది. విద్యాశాఖ మంత్రి పదో తరగతి ఫలితాలకు బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకున్న ముఖ్యమంత్రి ఇప్పుడైనా నోరు విప్పాలి. సప్లిమెంటరీ పరీక్షలు రాసే విద్యార్థులకు ఫీజును పూర్తిగా రద్దు చేయాలి అని పెడన జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

## పది ఫలితాల్లో విద్యార్థులు ఫెయిల్ కాదు.. ప్రభుత్వ పర్యవేక్షణ ఫెయిల్...!



**పామిడి ( జనస్వరం )** : రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు ఫెయిల్ కాలేదని, ప్రభుత్వ పర్యవేక్షణ ఫెయిల్ అయినట్లు స్పష్టమైందని జనసేన పార్టీ పామిడి మండల అధ్యక్షుడు ధనుంజయ పేర్కొన్నారు. పామిడి మండలంలోని కట్టకిందపల్లి గ్రామంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని శిరీష(15) ఫెయిల్ కావడంతో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. పామిడి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం ఆయన జనసేన నాయకులుతో కలిసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది పదవ తరగతి ఫలితాలతో రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రచార ఆర్భాటాలు చేయడం తప్ప, విద్యార్థుల విద్యాభివృద్ధి పై శ్రద్ధ చూపడం లేదని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఒక్క డీఎస్సీ కూడా విడుదల చేయలేదన్నారు. ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేసేందుకు ప్రభుత్వం నీళ్లు వదిలిందన్నారు. విద్యాశాఖ తరుపున అందజేసే సంక్షేమ పథకాలు కోత పెట్టేందుకే పదవ తరగతి ఫలితాలతో కుట్ర పన్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు జనసేన కార్యదర్శులు C.ధన, జమీర్ సూర్య ఖాజావలి, మరియు జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం



**ఐనవోలు, (జనస్వరం)** : ఉమ్మడి వరంగల్ జిల్లా, ఐనవోలు మండలం, నందనం గ్రామానికి చెందిన యాకర రమేష్ (28) అతనికి ఆరోగ్యం బాగా క్షీణించింది. అతనికి సర్జరీ చేసే స్తోమత ఆ కుటుంబానికి లేదు. ఈ విషయమై జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో నేమూరి శంకర్ (జనసేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు) సూచన మేరకు ఐనవోలు మండల అధ్యక్షుడు బర్ల శివ తమవంతు సహాయంగా 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసినారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జనసైనికులు బర్ల ప్రవీణ్, ఆకులపెల్లి వీనయ్, ఆకులపెల్లి శ్రీకాంత్, బర్ల అజయ్, బీ.జానీ, బీ.మనోహర్, ఇసురం కర్ణకర్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డును బాగు పరచండి మహాప్రభో ??? : భైరవ ప్రసాద్



**కదిరి ( జనస్వరం ) :** కదిరి నియోజకవర్గంలోని ఎన్ పి కుంట మండలం నందు కదిరి- రాయచోటి రోడ్డు నుంచి వంకమద్ది మీదుగా పెద్ద రాంపల్లి వరకు దాదాపు ఆరు కిలోమీటర్ల రోడ్డు గత 2019 సంవత్సరంలో రోడ్డు శాంక్షన్ అయింది. ఆ రోడ్డుపై గత సంవత్సరము కిందట కంకర పరిచి ఎటువంటి పనులు చేయకుండా అలాగే వదిలేశారు. దీనితో నాలుగైదు గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అక్కడి ప్రజలు మోటార్ సైకిల్ పై గాని, ఆటోలలో గాని పోవడానికి కూడా చాలా ఇబ్బంది కరం. ఎవరికైనా ఏదైనా ఆరోగ్యపరంగా ఇబ్బంది తలెత్తితే వారి బాధలు వర్ణనాతీతం. ఇదే మండల ఎంపీపీది కూడా అదే ఊరు. ఆయన కూడా అదే రోడ్డు పై మా ఎదురుగానే నానా తంటాలు పడుతువెళ్ళాడు. కాబట్టి ఎమ్మెల్యే గారు ఒక్కసారి ఆ గ్రామాల్లోకి వెళ్లి మీరు ఎంపిక చేసుకున్న వారికి మీకు డబ్బులు వచ్చిందా అని అడగకుండా, గ్రామాల్లో ప్రజలందరికీ మీకు రోడ్లు బాగున్నాయా, తాగునీరు వస్తోందా, కాలువలు, గిట్టుబాటు ధరలు అని అడిగితే చెప్తారు. ఎమ్మెల్యే గారు ఒక్కసారి ఆ రోడ్డుపై వెళ్లి, రోడ్డు పరిశీలించి చూసి రోడ్డు పనిని పూర్తి చేయాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఇలాగే రోడ్డు వదిలేస్తే అక్కడి ప్రజలే మీకు బుద్ధి చెబుతారని జనసేన పార్టీ ఇంచార్జ్ భైరవప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల కన్వీనర్ మేకలచెరువు చౌదరి, జిల్లా కార్యక్రమాల కమిటీ సభ్యులు కుట్టాల లక్ష్మణ్, భాస్కర్, చక్రధర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యానికి ప్రతీక పది ఫలితాలు



**అనంతపురం ( జనస్వరం ) :** ప్రభుత్వ వైఫల్యానికి పదవ తరగతి పరీక్షలు ప్రతీకగా నిలిచాయని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చదువు చెప్పాల్సిన ఉపాధ్యాయుల్ని నాడు - నేడు పనులకి కాపలా పెట్టడంతో వారు పిల్లలకి చదువు చెప్పడం మానేసి ఈ పనుల్లో నిమగ్నమయ్యారన్నారు. పాఠాలు చెప్పే ఉపాధ్యాయులను తన మద్యం బ్రాండ్లు అమ్మే షాపులకి కాపలా పెట్టిన ముఖ్యమంత్రే, దిగజారిన ఫలితాలకు ప్రధాన కారకుడని ఆరోపించారు. పాఠాలు చెప్పే ఉపాధ్యాయుల్ని సీపీఎస్ రద్దు, ఫిట్మెంట్ హామీలతో మోసగించడంతో వారు ఆందోళనలతో రోడ్డెక్కి, బోధనకి దూరం చేసింది జగన్ సర్కారే అని మండిపడ్డారు. పరీక్షల వేళ విపరీతమైన కరెంటు కోతలు, పరీక్షా సమయం కుదింపు, పేపర్ లీక్, మాల్ ప్రాక్టీస్, మాస్ కాపీయింగ్లతో విద్యార్థులు మానసికంగా బాగా దెబ్బతిన్నారని, ఈ కారణాలు కూడా ఫలితాలపై ప్రభావం చూపాయన్నారు. మీడియం గందరగోళం, ఎయిడెడ్ పాఠశాలల రద్దు, పరీక్ష పత్రాల తయారీ విధానంలో లోపాలతో 20 ఏళ్లలో ఎన్నడూ రాని దారుణ ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు. విద్య శాఖపై సిఎంకు ఉన్న ఆసక్తి ఏ పాటిదో స్పష్టం అయింది అన్నారు.

# 175 సీట్లు గెలుస్తామంటున్న సీఎం జగన్ భ్రమల్లో నుండి బయటపడాలి

## - జనసేన నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి

**నెల్లూరు ( జనస్వరం ) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 24వ రోజున 4వ డివిజన్ మైపాడు గేట్ సెంటర్, శ్రీరామ్ నగర్ కాలనీలో జరిగింది. ఈ ప్రాంతంలోని పలు వీధుల్లో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజల సమస్యలను కనుక్కున్న కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆ సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారు ఎమ్మెల్యేలు అందరినీ కూర్చోపెట్టుకుని క్లాసు పీకి 175 సీట్లు గెలుస్తున్నాం అని ప్రకటించుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 175 సీట్లు ఏమి ఖర్మ, తెలంగాణ రాష్ట్రంలో ఉండే 119 సీట్లను కూడా కలుపుకుని మొత్తం 294 సీట్లు వైసీపీనే గెలిచేస్తుంది అని భజన చేయించుకోవచ్చు అని ఎద్దేవా చేసారు. ఐప్యాక్ టీములు, ఆ ప్యాక్ టీములు అంటూ జోస్యం చెప్పించుకుంటున్న సీఎం జగన్ గారు భ్రమలు వీడి వాస్తవంలో ఉండాలని కేతంరెడ్డి సూచించారు. ప్యాక్ టీములన్నింటినీ ప్రజలు ఏనాడో ప్యాక్ చేసేశారని, కట్ట కట్టి పడేశారని, వాలంటీర్లను వెంటేసుని ప్రజాభిప్రాయ సేకరణ చేయించుకుంటూ వాపుని బలం అనుకుంటున్నారని దుయ్యబట్టారు. తాను నెల్లూరు సిటీ నియోజకవర్గంలో 24 రోజులుగా ప్రతి ఇంటికి తిరుగుతున్నానని, ఇప్పటికి సుమారు 5000 ఇళ్ళు తిరిగితే, అత్యధిక ఇళ్ళల్లో ఆనేక సమస్యలు చెప్పారన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వంలో పేదవారు కాని, మధ్యతరగతి వారు కాని, డబ్బున్న వారు కాని, ఎవ్వరూ కూడా సుఖ సంతోషాలతో లేరని దుయ్యబట్టారు. మాజీమంత్రి స్థానిక ఎమ్మెల్యే అనిల్ కుమార్



యాదవ్ గడప గడపకు తిరగట్లేదని ముఖ్యమంత్రి జగన్ అసహనం వ్యక్తం చేసినట్లు కొన్ని పత్రికల్లో కథనాలు వచ్చాయని, మూడేళ్ళు నెల్లూరు నగరాన్ని కనీస అభివృద్ధి కూడా చేయకుండా ఎమ్మెల్యే అనిల్ ఏ ముఖం పెట్టుకుని తిరుగుతారని ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తున్నాం అని అన్నారు. ఎమ్మెల్యేలపై ఒత్తిడి పెడితే వారు తిరగొచ్చు కానీ వాస్తవ పరిస్థితులు సీఎంకు అర్థం కావని అన్నారు. ఎందుకంటే ఇప్పుడు గడపగడపకు తిరిగే ఎమ్మెల్యేలు ప్రతి ఒక్కరూ వారితో ఒక 50 మంది వాలంటీర్లను, 50 మంది సచివాలయ ఉద్యోగులను, 20 మంది పోలీసులను వెంటేసుకుని ,మందీ మార్బలంతో తిరుగుతున్నారని, ప్రజలు భయాందోళనకు గురవుతారు తప్పించి తమ సమస్యలు చెప్పుకుంటారా అని ప్రశ్నించారు. ఏ ఇంటికి ఎంత ఉచిత డబ్బులు పడ్డాయో కనుక్కునే సర్వే ఏజెంట్లుగా ఎమ్మెల్యేలు మారిపోయారు తప్పించి, తాము చేసిన అభివృద్ధిని చూపించి ప్రజలకు ఏమైనా ఇతర సమస్యలు ఉంటే తీర్చే పరిస్థితి లేదని, అందుకే సీఎం జగన్ ఆదేశించినా కూడా గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమం అట్టర్ ఫ్లాప్ అయిందని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. తాము చేస్తున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమానికి ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తోందని, ప్రజలందరూ వారి సమస్యలను చెప్తున్నారని, జనసేన పార్టీ అధికారంలోకి పవన్ కళ్యాణ్ గారు ముఖ్యమంత్రి కావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని, ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఖచ్చితంగా కాబోయే సీఎం పవనన్నే అని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీటి సమస్యపై అధికారులకు వినతిపత్రం అందించిన కోడుమూరు నియోజకవర్గ జనసేన నాయకులు

**కర్నూలు ( జనస్వరం ) :** కోడుమూరు నియోజకవర్గం గూడూరు నగర పంచాయతీలో ప్రధాన సమస్య అయినటువంటి నీటి సమస్యపై జనసేన పార్టీ తరుపున మున్సిపల్ కమిషనర్(మేనేజర్) మరియు మున్సిపల్ చైర్మన్ లను కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. జనసేన నాయకులు మాట్లాడుతూ ప్రధాన నీటి సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరామన్నారు. నీటి సమస్యను త్వరగానే పరిష్కారం చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు నియోజకవర్గ నాయకులు , జనసైనికులు పాల్గొనడం జరిగింది.




# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం

**ఐనవోలు, (జనస్వరం) :** ఉమ్మడి వరంగల్ జిల్లా, ఐనవోలు మండలం, నందనం గ్రామానికి చెందిన యాకర రమేష్ (28) అతనికి ఆరోగ్యం బాగా క్షీణించింది. అతనికి సర్జరీ చేసే స్తోమత ఆ కుటుంబానికి లేదు. పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో నేసూచన మేరకు ఐనవోలు మండల అధ్యక్షుడు బర్ల శివ తమవంతు సహాయంగా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసినారు. ఈ కార్యక్రమంలో బర్ల ప్రవీణ్, ఆకులపెల్లి వీనయ్, ఆకులపెల్లి శ్రీకాంత్, బర్ల అజయ్, బీ.జానీ, బీ.మనోహర్, ఇసురం కర్ణకర్ పాల్గొన్నారు.



# విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ఏఈ కు వినతిపత్రం



**రాజంపేట ( జనస్వరం ) :** సుండుపల్లి మండలంలోని "గ్రామీణ ప్రాంతాల పర్యటన"లో భాగంగా వివిధ ప్రాంతాల్లో పర్యటించినప్పుడు రైతులు విద్యుత్తుకు సంబంధించిన సమస్యలను జనసేన నాయకులు రామ శ్రీనివాసులు దృష్టికి తీసుకువచ్చారు. పనిముట్లు, మరియు ప్రజలు పడుతున్న బాధలు, విద్యుత్ చార్జీల భాదుడు, పన్నుల రూపంలో ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ సమస్యలను సుండుపల్లి 'ఏఈ' దృష్టికి రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. AE రమేశ్ గారు సానుకూలంగా స్పందించారన్నారు.

# పాఠశాలల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి



**రాజోలు ( జనస్వరం ) :** రాజోలు నియోజవర్గం, రాజోలు మండలం సర్వ సభ సమావేశంలో చింతలపల్లి మెయిన్ వద్ద ఉన్న శిథిలావస్థలో ఉన్న పాఠశాల కోసం మరియు రాజోలు మండలంలో మెయిన్ రోడ్డు పక్కన ఉన్న పాఠశాలల వద్ద పిల్లలకు ప్రమాదం జరగకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని జనసేన పార్టీ వైస్ ఎంపిపి ఇంటిపల్లి ఆనందరాజు అన్నారు. అలాగే చింతలపల్లి కుమ్మరి వీధిలో అతి ప్రమాదంగా ఉన్న ఎలక్ట్రికల్ ఇనుప స్తంభాల తీసివేసి సిమెంటు స్తంభాలతో విద్యుత్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

# భిక్షాటన చేసే యాచకులకు పాదరక్షలు అందజేత



గుడివాడ ( జనస్వరం ) : భిక్షాటన చేసే యాచకులకు పాదరక్షలు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు గుడివాడ జనసైనికులు. జనసేన నాయకులు మాచర్ల రామకృష్ణ (Rk) మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల రోడ్డు మీద ఉన్న యాచకులు నిరుపేదలు ఎండలో బిక్షాటన చేసుకుంటూ కాళ్లు కాలి పోతూ ఇబ్బంది పడడంతో మానవసేవే మాధవసేవ అని వారికి పాదరక్షలు అందజేయడం జరిగింది అని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అయ్యప్ప, షేక్ కరీం, జగదీష్, చరణ్, సురేష్, మెకానిక్ మూర్తి గారు, మరియు జనసైనికులు పాల్గొన్నారు.